# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం 5 నవంబర్ 2024 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు : 12


## ఆర్టీసీ బస్సు బోల్తా....
### పలువురికి గాయాలు



చౌటుప్పల్, నవంబరు 04(నినాదం న్యూస్): ఆర్టీసీ బస్సు బోల్తా పడిన సంఘటనలో పలువురు ప్రయాణికులు గాయాలపాలయ్యారు. సీఐ మన్మథకుమార్ తెలిపిన వివరాల ప్రకారం......

4లో

### ప్రజా వైద్య ఆరోగ్యంపై
# నూతన పాలసీ అమలు

## మంత్రి దామోదర్ రాజనర్సింహ

**త్వరలో నర్సాపూర్‌లో ఐసీయూ, ఎన్‌డిసి, అత్యవసర వైద్యశాఖ, ట్రామా కేంద్రాల ఏర్పాటు**

**నేటి నంచి డయాలసిస్ కేంద్రం అందుబాటులోకి..**





మెదక్ ప్రతినిధి, నవంబర్4 (నినాదం న్యూస్): నర్సాపూర్ ఏరియా ఆసుపత్రికి 5పడకల సామర్థ్యంతో రూ. 50 లక్షల వ్యయంతో డయాలసిస్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి, మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్‌రావు, కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొన్నారు. నూతన డయాలసిస్ సెంటర్ 22 మంది డయాలసిస్ రోగులకు నేటి నుంచి లబ్ధి చేకూరనుంది. ఏరియా హాస్పిటల్, నర్సాపూర్ - 5 పడకల కెపాసిటీతో డయాలసిస్ సెంటర్ ప్రారంభించారు. నర్సాపూర్ ఏరియా ఆసుపత్రి పరిధిలో 4 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 1 కమ్యూనిటీ హెల్త్ సెంటర్, నర్సాపూర్ పట్టణంలో ఉంది. ఇందులో కౌడిపల్లి మొత్తం కలిపి సుమారు 2 లక్షల మంది జనాభా ఉన్నారు

వివరాలు 2లో

### కూరగాయల వ్యాపారులతో
# మునిసిపల్ సిబ్బంది వాగ్వాదం



- దేవుడు వరమిచ్చిన పూజారి కనికరిస్తలేడు.
- మంత్రి ఆదేశించిన ఆగని వేధింపులు.
- మీడియాతో వ్యాపారుల ఆవేదన.
- కమిషనర్ ఆదేశాల మేరకే ఖాళీ చూపిస్తున్నాం.
- కూరగాయల వ్యాపారులతో మున్సిపల్ సిబ్బంది.

**జమ్మికుంట, నవంబర్ 4 (నినాదం న్యూస్)**

దేవుడు వరమిచ్చిన పూజారి కనికరిస్తే లేదని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ బాబు సహాయం చేస్తున్న స్థానిక అధికారులు మాత్రం సహకరించడం లేదని చిరు కూరగాయల వ్యాపారులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం జమ్మికుంట పట్టణంలోని పాత కూరగాయల మార్కెట్ ఆవరణంలో చిరు వ్యాపారులు అమ్ముకుంటున్న కూరగాయల దుకాణాలను అక్కడ నుండి తీసి వేయాలని మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు మేము పని చేస్తామని సిబ్బంది వ్యాపారస్తుల తో వాగ్వాదానికి దిగారు. సోమవారం హఠాత్తుగా జరిగిన ఈ ఘటనతో కాస్త ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

వివరాలు 3లో

# గొల్లపల్లిలో తీరిన నీటి సమస్య.

### గేట్ వాల్ రిపేర్ చేయించిన జిపి కార్యదర్శి.
### "నినాదం"కథనానికి స్పందన



**జమ్మికుంట, నవంబర్ 4 (నినాదం న్యూస్)** :వీణవంక మండలం మామిడాల పల్లి పంచాయతీ పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో నెలకొన్న నీటి సమస్యపై ఆదివారం నినాదం దినపత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన గ్రామపం చాయతీ కార్యదర్శి తక్షణమే గేట్ వాల్ రిపేర్ చేయించి గ్రామానికి మం4రు అందించారు.

వివరాలు 4లో

### పనుల ఆలస్యంపై
# మంత్రి ఉత్తమ్ ఆగ్రహం ...

## వేసవి కాలం లోపు మొదలుపెట్టిన కార్యక్రమాలు చేపట్టకపోతే చర్యలు తీసుకుంటాం

## ముత్యాల,జాన్ పాడ్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు త్వరగా పూర్తి కావాలి

**శాంతినగర్ పద్మావతి ఎత్తిపోతల పథకంపై అసంతృప్తి**

**సమావేశంలో పాల్గొన్న మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పద్మావతి రెడ్డి**



కోదాడ, నవంబర్ 4 (నినాదం న్యూస్): అధికారులు అభివృద్ధి పనులకు సంబంధించి సకాలంలో పూర్తి చేయకుండా అలసత్వం వహిస్తూ ఉండడంతో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.వేసవి కాలం వరకు మొదలుపెట్టిన కార్యక్రమాలు పూర్తి చేయకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధికారులను సూచించారు. కోదాడ-హుజూర్ నగర్ అధికారుల సమీక్ష సమావేశంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిపాల్గొన్నారు. ముత్యాల,జాన్ పాడ్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు త్వరగా పూర్తి కావాలని అధికారు లను అన్నారు.శాంతినగర్ పద్మా వతి ఎత్తిపోతల పథకం పై అసం తృప్తి వ్యక్తం చేసిన అనంతరం అధికారులపై మండిపడ్డారు.

వివరాలు 2లో

## కలెక్టరేట్ లో రేపు జాబ్ మేళా

**పెద్దపల్లి ప్రతినిధి,నవంబర్ 4( నినాదం):** పెద్దపల్లి కలెక్టరేట్లో ఈ నెల 6 న బుధవారం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ లోని కేఎల్ టెక్నికల్ సర్వీసెస్ లో ఉద్యోగాలు కల్పించేందుకు మేళా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పదో తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు అర్హులని, 18 -25 ఏళ్లు లోపు ఉండాలని తెలిపారు. నెలకు రూ.16 వేలు వేతనం ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు నవంబర్ 6న ఉదయం 11 గంటలకు సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో పెద్దపల్లి కలెక్టరేట్ లో తమ పేరు నమెదు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 7093172221, 8985336947, 8121262441 సంప్రదించాలని తెలిపారు.

### ఆర్.ఆర్.యాక్ట్ కింద
## రూ. 3.74 లక్షలు వసూలు
### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి , నవంబర్ 4( నినాదం):** రెవెన్యూ రికవరీ యాక్ట్ కింద రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ఓ థియేటర్ యజమాని నుంచి రూ. 3.74 లక్షలు వసూలు చేసినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత 5ఏళ్లు గా ఆస్తి పన్ను చెల్లించక పోవడంతో ఆస్తి స్వాధీనం చేసుకుని వేలం వేస్తామని రెవెన్యూ అధికారులు నోటీసులు జారీ చేశారని తెలిపారు. స్పందించిన సినిమా థియేటర్ యజమాని బకాయి ఉన్న ఆస్తి పన్ను చెల్లించారని పేర్కొన్నారు. రామగుండం కార్పొరేషన్ కు మరో 8 మంది ఆస్తి పన్ను బకాయి ఉన్నారని తెలిపారు.

## టెక్నాలజీ పట్ల ఆసక్తి పెరిగి భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్తలుగా ఎదగాలి



**చౌటుప్పల్ నవంబర్ 4(నినాదం న్యూస్)** డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కౌన్సిల్ ఫర్ సైన్స్ అండ్ టెక్నాలజీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా న్యూఢిల్లీ వారి సహకారంతో సైన్స్ అండ్ టెక్ సిరి వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సైన్స్ అవేర్నెస్ జన్రేషన్ త్రూ సైన్స్ మేళా ఎగ్జిబిషన్ ఇంట్రాక్టింగ్ విత్ ఎమినేట్ సైంటిస్ట్ ప్రోగ్రామును జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ హై స్కూల్ చౌటుప్పల్ లో సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ వత్సల రాణి ప్రిన్సిపల్ సీని యర్ సైంటిస్ట్ ఐఐసిటి హైదరాబాద్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి అడి యాల సైంటిస్ట్ ఐఐటిసి హైదరాబాద్ నాగేశ్వరరావు డిస్ట్రిక్ట్ సైన్స్ ఆఫీసర్ యాదాద్రి భువనగిరి ఫౌండర్ సిరి వాలంటరీ ఆర్గనైజేషన్ ప్రాజెక్ట్ ఇన్చార్జ్ భాషిపాక ఎల్లేష్ అనిల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 100 సైన్స్ ఎక్స్పరిమెంట్లను పాఠశాలల్లో చదువుతున్న పిల్లలపై ఎక్స్పరిమెంట్ డెమోనిస్ట్రేషన్ నిర్వహించడం జరిగింది. ఈ ఎక్స్పరిమెంట్ ప్రయోగ పద్ధతులను పరిశీలించడానికి చిన్నారులు ఆసక్తిగా తిలకించి అవగాహన పొందినారు. ఈ సందర్భంగా డాక్టర్ వత్సల రాణి శాస్త్రవేత్త మాట్లాడుతూ తరగతి గదిలోనే రీసర్చ్ వైపు విద్యార్థులు ఆసక్తి పెంచుకోవాలని తదితర అంశాలపై భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగడానికి ఆలోచన పరిశీలన ప్రయోగ ఫలితాలను సృజనాత్మకతను పెంపొందించుకోవడానికి సైంటిఫిక్ వేలో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివ కుమార్ అధ్యక్షత వహించగా వివిధ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



### ప్రజా వైద్య ఆరోగ్యంపై
# నూతన పాలసీ అమలు
### మంత్రి దామోదర్ రాజనర్సింహ

**త్వరలో నర్సాపూర్‌లో ఐసీయూ, ఎన్‌డిసి, అత్యవసర వైద్యశాఖ, ట్రామా కేంద్రాల ఏర్పాటు**
**నేటి నంచి డయాలసిస్ కేంద్రం అందుబాటులోకి..**







**మెదక్ ప్రతినిధి, నవంబర్4 (నినాదం న్యూస్):** నర్సాపూర్ ఏరియా ఆసుపత్రికి 5పడకల సామర్థ్యంతో రూ. 50 లక్షల వ్యయంతో డయాలసిస్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి, మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్‌రావు, కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొన్నారు. నూతన డయాలసిస్ సెంటర్ 22 మంది డయాలసిస్ రోగులకు నేటి నుంచి లబ్ధి చేకూరనుంది. ఏరియా హాస్పిటల్, నర్సాపూర్ - 5 పడకల కెపాసిటీతో డయాలసిస్ సెంటర్ ప్రారంభించారు. నర్సాపూర్ ఏరియా ఆసుపత్రి పరిధిలో 4 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 1 కమ్యూనిటీ హెల్త్ సెంటర్, నర్సాపూర్ పట్టణంలో ఉంది. ఇందులో కౌడిపల్లి మొత్తం కలిపి సుమారు 2 లక్షల మంది జనాభా ఉన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మెదక్ జిల్లా మెదక్ జిల్లా ఆసుపత్రిలో సుమారు 100 మందికి పైగా డయాలసిస్ రోగులు చికిత్స పొందుతున్నారని. 100 మందిలో, 22 మంది డయాలసిస్ రోగులు నర్సాపూర్ నియోజకవర్గానికి చెందిన వారిగా వివరించారు.నర్సాపూర్ నియోజకవర్గం నుండి మొత్తం 22 మంది రోగులు,నర్సాపూర్-



7, కౌడిపల్లి-5, కుల్చారం మండలం - 10 రోగులు ఉన్నట్లు పేర్కొన్నారు. వారానికి 3 సార్లు 14 మంది రోగులకు చికిత్స అందిస్తున్నట్లుగా వివరించారు. ఈ 22 మంది డయాలసిస్ రోగులే కాకుండా సంగారెడ్డి, సంగారెడ్డి జిల్లా, నిమ్స్, హైదరాబాద్, మల్లారెడ్డి



ఆసుపత్రుల్లోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మరికొందరు రోగులు చికిత్స పొందుతున్నారని తెలిపారు. నర్సాపూర్ ప్రాంతానికి త్వరలో ఐసీయూ ఎన్డీసీ ట్రామా అత్యవసర శాఖలను ఏర్పాటు చేస్తున్నామని, ప్రభుత్వం వైద్య ఆరోగ్యం పై నూతన పాలసీని అమలు చేస్తామన్నారు. అనంతరం కౌడిపల్లి మండలం మహమ్మద్ నగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన భవనాన్ని ప్రారంభించిన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, అనంతరం కౌడిపల్లి లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులతో మాట్లాడారు యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు స్థిరమైన లక్ష్యం ఉండాలని విద్యార్థులకు సూచించారు.



# పనుల ఆలస్యంపై మంత్రి ఉత్తమ్ ఆగ్రహం ...

**వేసవి కాలం లోపు మొదలుపెట్టిన కార్యక్రమాలు చేపట్టకపోతే చర్యలు తీసుకుంటాం**
**ముత్యాల,జాన్ పాడ్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు త్వరగా పూర్తి కావాలి**
**శాంతినగర్ పద్మావతి ఎత్తిపోతల పథకంపై అసంతృప్తి**
**సమావేశంలో పాల్గొన్న మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పద్మావతి రెడ్డి**





**కోదాడ, నవంబర్ 4 (నినాదం న్యూస్):** అధికారులు అభివృద్ధి పనులకు సంబంధించి సకాలంలో పూర్తి చేయకుండా అలసత్వం వహిస్తూ ఉండడంతో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.వేసవి కాలం వరకు మొదలుపెట్టిన కార్యక్రమాలు పూర్తి చేయకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధికారులను సూచించారు. కోదాడ-హుజూర్ నగర్ అధికారుల సమీక్ష సమావేశంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిపాల్గొన్నారు.ముత్యాల,జాన్ పాడ్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు త్వరగా పూర్తి కావాలని అధికారులను అన్నారు.శాంతినగర్ పద్మావతి ఎత్తిపోతల పథకం పై అసంతృప్తి వ్యక్తం చేసిన అనంతరం అధికారులపై మండిపడ్డారు. 9 లిఫ్ట్ ఒక నీళ్ల పంపు టైట్ అవుతుందని తెలిపిన రైతు తెలుపగా, అధికారులతో చర్చించి త్వరగా పైపు పనులు పూర్తి కావాలని ఆదేశించారు.శ్రీరాంసాగర్ నీళ్లు మోతే, మునగాల, నడిగూడెం కు రావాలని రైతులు విన్నవించుకోవడంతో, నీళ్లు వచ్చే విధంగా అధికారులతో చర్చించి నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. గత 25 సంవత్సరాలుగా లిఫ్ట్ ఇరిగేషన్ లో కాంట్రాక్టర్ బేసిక్ లో పనిచేసిన వారిని తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. లెఫ్ట్ కెనాల్, ఇరిగేషన్ అధికారులను త్వతరితగా పనులు పూర్తి కావాలని తెలిపారు. వ్యవసాయ అధికారులను నాణ్యతమైన విత్తనాలు ఇవ్వాలని సూచించారు. ఆర్ అండ్ బి అధికారులను రోడ్లు అన్ని లోటుపాట్లు లేకుండా మరమ్మత్తులు చేయాలని అన్నారు. సమీక్ష సమావేశంలో ఏ పదవిలో ఉన్న ప్రజల కొరకే నిరంతరం కృషి చేస్తామని మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, టిపిసిసి డెలికేటె లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, అధికారులు నాయకులు పాల్గొన్నారు.

# కూరగాయల వ్యాపారులతో మునిసిపల్ సిబ్బంది వాగ్వాదం





- దేవుడు వరమిచ్చిన పూజారి కనికరిస్తలేడు.
- మంత్రి ఆదేశించిన ఆగని వేధింపులు.
- మీడియాతో వ్యాపారుల ఆవేదన.
- కమిషనర్ ఆదేశాల మేరకే ఖాళీ చూపిస్తున్నాం.
- కూరగాయల వ్యాపారులతో మున్సిపల్ సిబ్బంది.

**జమ్మికుంట, నవంబర్ 4 (నినాదం న్యూస్)** దేవుడు వరమిచ్చిన పూజారి కనికరిస్తే లేడని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ బాబు సహాయం చేస్తున్న స్థానిక అధికారులు మాత్రం సహకరించడం లేదని చిరు కూరగాయల వ్యాపారులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం జమ్మికుంట పట్టణంలోని పాత కూరగాయల మార్కెట్ ఆవరణంలో చిరు వ్యాపారులు అమ్ముకుంటున్న కూరగాయల దుకాణాలను అక్కడ నుండి తీసి వేయాలని మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు మేము పని చేస్తామని సిబ్బంది వ్యాపారస్తుల తో వాగ్వాదానికి దిగారు. సోమవారం హఠాత్తుగా జరిగిన ఈ ఘటనతో కాస్త ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గతంలో కోరపల్లి రోడ్డులో కూరగాయల మార్కెట్ దాదాపు 60 సంవత్సరాలకు పైగా వ్యాపారం చేసుకుంటూ వ్యాపారస్తులు ఉండేవారు. గత ప్రభుత్వ హయాంలో ప్రస్తుతం ఉన్న మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు ఆ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ కడతామని చెప్పేసి అర్ధరాత్రి అక్కడ ఉన్న వ్యాపార సముదాయాన్ని కూల్చివేశారు. వీరి కోసం ప్రత్యేకంగా పాత వ్యవసాయ మార్కెట్ ఆవరణంలో రైతు బజారు నిర్మించామని అక్కడ అన్ని సకల సౌకర్యాలు మీకు ఏర్పాటు చేశామని అప్పటి పాలకవర్గం చెప్పడంతో కూరగాయల వ్యాపారులు రైతు బజార్ కు తరలి వెళ్లారు. గత 50 సంవత్సరాలుగా పట్టణ ప్రజలతో పాటు చుట్టుపక్క ప్రాంతాల ప్రజలు కూడా అలవాటు పడ్డ మార్కెట్ ఒక్కసారిగా తరలించేసరికి రైతు బజార్లో వ్యాపారస్తులకు గిరాకీ లేక తెచ్చిన కూరగాయలు అమ్ముడుపోక నష్టం చవిచూడాల్సి వచ్చిందని ఎన్నోసార్లు అప్పటి అధికార్లను వేడుకున్నారు. అయినప్పటికీ అప్పటి పాలకవర్గం అధికారులు చిరు వ్యాపారులకు న్యాయం చేయలేదు. అనంతరం జరిగిన ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. హుజూరాబాద్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ ఓటమి పాలు అయినప్పటికీ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన ప్రణవ్ బాబు మాత్రం ప్రజాక్షేత్రంలో ఉండి నిరంతరం ప్రజా సమస్యలపై స్పందిస్తూ వారికి అందుబాటులో ఉంటున్నారు. ఈ ప్రభుత్వంలోనైనా తమకు న్యాయం చేస్తారేమో అన్న ఆశతో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను ప్రణవ్ బాబును కలిసి తమ సమస్యను విన్నవించుకోగా మంత్రి పొన్నం ప్రభాకర్ తన స్వాహస్థాలతో కలెక్టర్కు సూచన చేసి పాత కూరగాయల మార్కెట్ స్థానంలో చిరు వ్యాపారులు అమ్ముకునే విధంగా ఏర్పాటు చేయాలని అందుకు కావలసిన నిధులకు విధి విధానాలను ఖరారు చేసి తమకు పంపాలని ఆదేశాలు జారీ చేశారు. అక్కడ ఉన్న ఖాళీ స్థలంలో ప్రస్తుతం కొంతమంది వ్యాపారులు తోపుడుబండ్లపై కూరగాయలు అమ్ముకుంటుంటే సోమవారం మున్సిపల్ కమిషనర్ ఆదేశించారని చెప్పి మున్సిపల్ సిబ్బంది తమ వాహనాలతో వ్యాపారుల వద్దకు వచ్చి వారి షాపులను తొలగించడానికి ప్రయత్నం చేయడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. కూరగాయల వ్యాపారులు మాట్లాడుతూ మంత్రి ఆదేశాల మేరకే మేము ఇక్కడ చిన్న వ్యాపారాలు చేసుకుంటున్నామని హోల్సేల్ వ్యాపారాలు మొత్తం పాత వ్యవసాయ మార్కెట్ ఆవరణంలో ఏర్పాటు చేసిన రైతు బజార్లో ఉన్నాయని చిరు వ్యాపారం చేసుకునే మాపై పాలకవర్గానికి ఎందుకు ఇలా చేస్తుందో అర్థం కావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కావాలని కొంతమంది మాపై కక్ష కట్టి కమిషనర్ ద్వారా మాపై ఒత్తిడి తీసుకు వస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేమైనా చిలికి చిలికి గాలి వానలు తయారైన ఈ ఘటన వద్దకు పోలీసులు చేరుకొని ఇరువర్గాలను సముదాయించి పంపించారు. ఏ క్షణం ఏం జరుగుతుందో అని అటు వ్యాపారులు స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయంపై మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబు చొరవ తీసుకొని తమకు న్యాయం చేస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# అన్ని వర్గాల ప్రజలకు అండగా కాంగ్రెస్ పాలన

**మంగపేట, నవంబర్ 04 ( నినాదం న్యూస్ )** : సీయం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ పాలన అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా మంగపేట మండల అధ్యక్షులు మైల జయరాం రెడ్డి అన్నారు. మంగపేట మండలంలోని పలు గ్రామాలకు చెందిన వారికి మంజూరు అయిన సీఎం రిలీఫ్ ఫండ్ ( ముఖ్యమంత్రి సహాయ నిధి ) చెక్కులను సోమవారం మంగపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు టీవీ హిదాయతుల్లా నివాసం వద్ద లబ్దిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా మైల జయరాం రెడ్డి మాట్లాడుతూ సీయం రిలీఫ్ ఫండ్ కింద ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తమ కుటుంబానికి సీయం రిలీఫ్ ఫండ్ మంజూరు అయ్యేలా చేసిన రాష్ట్ర మంత్రి సీతక్కకు, కాంగ్రెస్ పార్టీ మంగపేట మండల అధ్యక్షులు మైల జయరాం రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ జిల్లా, డివిజన్, మండల, గ్రామ స్థాయి నాయకులకు లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యాణయ్య, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు టీవీ.హిదాయతుల్లా ,బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చాద మల్లయ్య, సింగిల్ విండో డైరెక్టర్ కోడం బాలకృష్ణ, నాయకులు పగిడిపెల్లి వెంకటేశ్వర్లు, సిద్దంశెట్టి వైకుంఠం, తాతినేని హరికృష్ణ, కోరం అబ్బయ్య, మహబూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



# కార్తిక మాస మొదటి సోమవారం ప్రత్యేక పూజలు

**అల్వాల్, అక్టోబర్ 4 (నినాదం న్యూస్)**: మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానం కానాజీగూడా లో కార్తీక మాస ఉత్సవాలలో భాగంగా కార్తీక తొలి సోమవారం శ్రీశ్రీశ్రీ ఆదిశంకరాచార్య అర్చిత గురు పరంపరాగత మహా స్పటిక లింగానికి భక్తులచే మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం గురువుగారిచే రుద్ర హెూమం మహా పూర్ణాహుతి నిర్వహించారు పాల్గొన్న భక్తులకు నవగ్రహ దోషాల నివారణ ఆయురారోగ్య ఐశ్వర్య సౌభాగ్య అధికార ప్రాప్తి మనశాంతి కలుగుతుందని వ్యవస్థాపకులు కార్యనిర్వాకులు డాక్టర్ సత్యనారాయణ తెలియపరిచారు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు



## వాత్సల్య పిల్లల హాస్పిటల్ పై
# ప్రజావాణిలో ఫిర్యాదు
## సామాజిక కార్యకర్త గట్టు సాయిరాం



**జమ్మికుంట, నవంబర్ 4 (నినాదం న్యూస్)** : జమ్మికుంట పట్టణంలో గల వాత్సల్య పిల్లల హాస్పిటల్ లో ఇటీవల జరిగిన బాలుడి మృతి కి వాత్సల్య హాస్పిటల్ డాక్టర్ల నిర్లక్ష్యమే కారణమని హాస్పిటల్ పై చర్యలు తీసుకోవా లని సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్లు సామాజిక కార్యకర్త కట్టు సాయిరాం తెలిపారు. లాభార్జనే ధ్యేయంగా పేద ప్రజల రక్తాన్ని జలగల పిలుస్తూ ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వాత్సల్య పిల్లల హాస్పిటల్ వైద్యుడి పై సోమవారం రోజున జరిగే ప్రజావాణి లో కరీంనగర్ కలెక్టర్ కి ఫిర్యాదు చేయడం చేసినట్లు తెలిపారు. జమ్మికుంట పట్టణంలో వాత్సల్య పిల్లల హాస్పిటల్ లో వారం రోజుల కింద జరిగిన సంఘటనను ఇప్పటివరకు కూడా జిల్లా వైద్యాధికారులు పట్టించుకోకుండా ఉన్నారని దీనిని బట్టి చూస్తే వైద్యాధికారులు వాత్సల్య పిల్లల హాస్పిటల్ కు కొమ్ము కాస్తున్నారా అని పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని గట్టు సాయిరాం తెలియజేయడం జరిగింది ప్రైవేట్ హాస్పిటల్ పెట్టి నాణ్యత లేని వైద్యాన్ని అందిస్తూ లాభార్జన ధ్యేయంగా అధిక సొమ్ములను తీసుకుంటూ ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తు నన్ను అడిగే వారు లేరని వ్యవహరిస్తున్న వాత్సల్య పిల్లల హాస్పిటల్ పై తక్షణమే జిల్లా అధికారులు స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలియజేయడం జరిగింది ఈ విషయంపై కరీంనగర్ జిల్లా కలెక్టర్ గారు సానుకూలంగా స్పందించి తక్షణమే జమ్మికుంట లోని వాత్సల్య పిల్లల హాస్పిటల్ పై చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారి కి ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

# ప్రభుత్వం రైస్ మిల్లులకు ఇబ్బంది కలిగే విధంగా నూతన ప్రతిపాదనలు

**తొడుపునూరి కరుణాకర్ ప్రధాన కార్యదర్శి రైస్ మిల్ వెల్ఫేర్ అసోసియేషన్**



**కరీంనగర్, నవంబర్ 4(నినాదం న్యూస్ ):** జిల్లా రైస్ మిల్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ సమావేశం. సోమవారం రోజున ఓ ప్రైవేట్ హెూటల్ లో అసోసియేషన్ అధ్యక్షులు నర్సింగరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తోడుపునూరి కరుణాకర్ మాట్లాడుతూ, ప్రభుత్వం రైస్ మిల్లులకు ఇబ్బంది కలిగే విధంగా నూతనంగా ప్రతిపాదనలు చేశారు. దిగుమతి తీసుకున్న ధాన్యంపై 10 శాతం బ్యాంకు గ్యారంటీ ఇవ్వాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తు న్నమన్నారు. మిలర్స్ కు బిల్లింగ్ ఛార్జ్,స్టోరేజ్ ఛార్జ్ ఇంతవరకు ఏ ప్రభుత్వాలు మాకు ఇవ్వలేదని క్వింటాల్ ధాన్యానికి 30 రూపాయలు ఇవ్వడం మరి దారుణమని మండిపడ్డారు. రైస్ మిల్ యజమానులను మోసగాళ్లు దొంగలుగా చిత్రీకరించవద్దని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాం. మేము ప్రభుత్వం కు వ్యతిరేకం కాదని రైతులకు, ప్రభుత్వానికి సందనా కర్తగా ఉంటామని అన్నారు. ప్రభుత్వమే బియ్యం తయారుచేసి మాకు 500 రూపాయలు మిల్లింగ్ చెల్లిస్తే చాలని బేషరతుగా ప్రభుత్వం బ్యాంకు గ్యారంటీని వెనుకకు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా డైరెక్టర్స్ రవి కుమార్, నిర్మల శ్రీధర్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# నేడు మంథనిలో రామ యంత్ర రథయాత్ర

**మంథని టౌన్ నవంబర్ 04 (నినాదంన్యూస్)**ఆయోధ్యలో ప్రతిష్టించబోయే రామయంత్ర రథయాత్ర మంగళవారం మంథని పట్టణానికి చేరుకో నున్నట్లు రథయాత్ర కోఆర్డినేటర్ బొబ్బిలి శ్రీధర్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. జగద్గురువు కంచి పీఠాధిపతి ఆదేశం మేరకు కంచి నుంచి అయోధ్య వరకు 150 కిలోల బంగారు పూతతో తయారుచేసిన రామయంత్ర రథయాత్ర కొనసాగుతుందని తెలిపారు. మంథని పట్టణంలో కొనసాగే శోభయాత్రలో ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పాల్గొంటారని ఆయన తెలిపారు. సాయంత్రం ఐదు గంటలకు గాంధీ చౌక్ నుండి శోభాయాత్ర ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# కులగణన ప్రక్రియ రాష్ట్ర కోర్డినేటర్‌గా రుద్ర సంతోష్ కుమార్



**కరీంనగర్, నవంబర్ 4(నినాదం న్యూస్ )** గాంధీ భవన్ లో జరిగిన సమగ్ర కులగణన సమావేశంలో పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సమగ్ర కులగణన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం. అన్నారు. సమగ్ర కులగణన నిర్వహణ కొరకు కరీంనగర్ జిల్లా కు చెందిన రుద్ర సంతోష్ ను నియమించారు. సంతోష్ దిశానిర్దేశంతో కులగణన పై ప్రత్యేకంగా నవంబర్ 2న కనెక్ట్ సెంటర్ ఇందిరా భవన్ లో ఏర్పాటు. తెలంగాణ ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీకి మంచి పేరు తీసుకొచ్చేలా రూపకల్పన. చేస్తారని,సెంటర్ కోఆర్డినేషన్ మానిటరింగ్ బాధ్యతలు రుద్ర సంతోష్ కుమార్ కు అప్పగించడం జరిగిందని ఇక నుండి ప్రతి రోజు జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామస్థాయి కాంగ్రెస్ కార్యకర్తలను సమన్వయము చేయడం, అవగాహన కల్పించడం, సలహాలు సూచనలు అందించడం కనెక్ట్ సెంటర్ బాధ్యత అని తెలిపారు.

# ప్రజావాణిలో ఫిర్యాదుల వెళ్ళవా



**అల్వాల్, నవంబర్ 4( నినాదం న్యూస్):** అల్వాల్ సర్కిల్ ప్రజావాణిలో వాసవి ఎంక్లేవ్ కాలనీ కమిటీ సభ్యులు కాలనీలోకి వచ్చు వర్షపు నీటి వరదను అరికట్టుటకు కాలనీలో గల గ్రామకంఠము రహదారి అనగా గ్రామపంచాయతీ కాలము లో పశువుల దావకానకు గ్రామ కంట రహదారి శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి పశువుల ఆస్పత్రి రహదారి ఉండెను. గ్రామ కంఠము రహదారి వాసవి ఎంక్లేవ్ లో అనగా, పశువుల దావకాన వెనుక భాగము125 అడుగుల పొడుగు 30 అడుగుల వెడల్పు ఇతరులు ప్లాటు చేసి గృహ నిర్మాణం గురించి ఈ మధ్య జెసిబి తో లేవలు చేస్తుండగా కాలనీవాసులు అడ్డుకొన్నారు. అట్టి రహదారిలో ఇంటి నిర్మాణము జరుగుట అరికట్టుట గురించి సోమవారం ప్రజావాణిలో వాసవి ఎంక్లేవ్ అధ్యక్షులు శ్రీ జి సురేందర్ రెడ్డి కార్యదర్శి శ్రీ పి కృష్ణారెడ్డి కాలనీ గౌరవ అధ్యక్షులు శ్రీ పెద్ది రమేష్ మరియు ఇతరులు కలిసి వినతి పత్రము సమర్పించినారు అందుకు డిప్యూటీ కమిషనర్ శ్రీ శ్రీనివాస్ రెడ్డి గారు ఇంజనీరింగ్ అధికారికి కాలనీలోకి వరద నీటిని అరికట్టుట గురించి మరియు పట్టణ ప్రణాళిక అధికారికి గ్రామ కంట రహదారిలో గృహ నిర్మాణము అరికట్టుట గురించి వెంటనే చర్యలు తీసుకోవాలని డీసికి ఫిర్యాదు చేశారు

# మాలల సభను విజయవంతం చేసినందుకు అందరికీ ధన్యవాదాలు..

### మాల ఐక్యత అభివృద్ధి కమిటీ కో కన్వీనర్ అర్ష మల్లేశం..



**కరీంనగర్, నవంబర్ 4(నినాదం న్యూస్):** ఆదివారం మాలల ఐక్యత అభివృద్ధి సభకు ఉమ్మడి కరీంనగర్ లో పద్మనాయక కళ్యాణ మండపం లో జరిగిన సభకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి మాలలు మాల ఉపకులాల సభ్యులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేసినందుకు వారందరికీ ప్రత్యేక ధన్యవాదలని మాలల ఐక్యత అభివృద్ధి కమిటీ కో కన్వీనర్ ఆర్ష మల్లేశం తెలిపారు. మాలల ఐక్యత అభివృద్ధి కమిటీ కన్వీనర్ ఈసారి జనార్ధన్ ఆధ్వర్యంలో కరీంనగర్ లో సభ జరిగింద న్నారు. సోమవారం స్థానిక ప్రెస్ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. హైదరాబాదులో డిసెంబరు ఒకటిన జరిగే భారీ బహిరంగ సభకు కరీంనగర్ ఉమ్మడి జిల్లా నుండి అధిక సంఖ్యలో మాలలు, ఉద్యోగులు న్యాయవాదులు, మేధావులు ఉప కులాలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు . మాలల ఐక్యత అభివృద్ధి కమిటీ కన్వీనర్ ,కో కన్వీనర్ ల ఆధ్వర్యంలో కోఆర్డినేషన్ జరుగుతుందన్నారు. ఈ మీడియా సమావేశంలో మాలల ఐక్యత అభివృద్ధి కమిటీ సలహాదారులు నక్క రాజయ్య, మేడి రాజ వీరు, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ రాష్ట్ర కో చైర్మన్ నల్లాల కనకరాజు, కుక్కల లక్ష్మీరాజం, సీనియర్ మాల సంఘాల నాయకులు మొగురం.రమేష్, రొడ్డ శ్రీనివాస్, దాసరి దశరథం, మద్దెల రాజేందర్, బైరం కుమార్, ఎలా దాసరి లింగయ్య, తీగుట్ల రమేష్ కుమార్, నాయిని అంజయ్య, గట్టపల్లి మల్లయ్య, గంటల మహేందర్, బిట్ల రవికుమార్ లు పాల్గొన్నారు.

# గొల్లపల్లిలో తీరిన నీటి సమస్య.

## గేట్ వాల్ రిపేర్ చేయించిన జిపి కార్యదర్శి.

## "నినాదం"కథనానికి స్పందన

**జమ్మికుంట, నవంబర్ 4 (నినాదం న్యూస్) :**వీణవంక మండలం మామిడాల పల్లి పంచాయతీ పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో నెలకొన్న నీటి సమస్యపై ఆదివారం నినాదం దినపత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన గ్రామపంచాయతీ కార్యదర్శి తక్షణమే గేట్ వాల్ రిపేర్ చేయించి గ్రామానికి మంచినీరు అందించారు. వివరాల్లోకి వెళితే మండలానికి చెందిన కాంగ్రెస్ నేత గుండేటి మహేష్ గొల్లపల్లి లో నీటి కటకట పై నినాదం దినపత్రికకు సమాచారం అందించారు. దీనిపై ప్రత్యేక కథనాన్ని నినాదం దినపత్రిక ప్రచురించింది. స్పందించిన అధికారులు హుటాహుటిన గేట్ వాల్ ను కరీంనగర్ తీసుకువెళ్లి రిపేరు చేయించి గొల్లపల్లి గ్రామానికి నీటి సరఫరాను అందించినట్లు మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి నినాదం దినపత్రిక కథనాలను ప్రచురించడం లో ముందుంటుందని స్థానికులు తెలిపారు. గ్రామ సమస్యలపై స్పందించి వార్తను అందించినందుకు యాదవ సంఘం నాయకులతోపాటు పలువురు గ్రామస్తులు నినాదంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# ఆర్టీసీ బస్సు బోల్తా.... పలువురికి గాయాలు












**చౌటుప్పల్, నవంబరు 04(నినాదం న్యూస్):** ఆర్టీసీ బస్సు బోల్తా పడిన సంఘటనలో పలువురు ప్రయాణికులు గాయాలపాలయ్యారు. సీఐ మన్మథకుమార్ తెలిపిన వివరాల ప్రకారం......మిర్యాలగూడ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు సోమవారం హైదరాబాద్ నుండి మిర్యాలగూడకు వెలుతుండగా చౌటుప్పల్ మండలం బొర్రలగూడెం గ్రామ శివారులో బస్సు డ్రైవర్ సడన్ బ్రేక్ వేయడంతో బస్సు అదుపు తప్పి రోడ్డు పక్కనున్న గుంతలో పడిపోయింది. ఈసంఘటనలో నార్కట్‌పల్లికి చెందిన బొప్ప విజయ, చిట్యాలకు చెందిన మారుపాక అనిత, నల్లగొండకు చెందిన పుష్పక అండాలు, బస్సు డ్రైవర్ జానయ్యలతోపాటు పలువురు ప్రయాణికులు గాయపడ్డారు. వీరిని చికిత్స నిమిత్తం చౌటుప్పల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మన్మథకుమార్ తెలిపారు.

# బైకుల చోరీ చేస్తున్న అంతరాష్ట్ర దొంగలు అరెస్ట్..

**విలువ గల బైకులు లక్ష్యంగా దొంగతనాలు**

**27 బైక్ దొంగతనం కేసులు ఛేదించిన సూర్యాపేట జిల్లా పోలీసులు..**

**కోదాడ పట్టణ కేసు కు సంబంధించి ఐదుగురు దొంగలను అరెస్టు, 22 లక్షల విలువగల 21 బైకులు సీజ్**

**మునగాల కేసుకు సంబంధించి ముగ్గురు దొంగలను అరెస్టు, 6 కేసుల్లో 3.1 లక్షల విలువగల 6 బైకులు సీజ్ ...**

**మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్...**




**కోదాడ (సూర్యాపేట), నవంబర్ 4 ( నినాదం న్యూస్):** ఖరీదైన బైకులను దొంగతనం చేస్తున్న అంతర్రాష్ట్ర దొంగలను కోదాడ పట్టణ, మునగాల పోలీసులు పట్టుకున్నారు. సోమవారం ఈ కేసుకు సంబంధించి సూర్యాపేట జిల్లా పోలీసు కార్యాలయం నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశం నందు జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ కేసు వివరాలు వెల్లడించారు.

**కోదాడ కేసుకు సంబంధించి వివరాలు...**

కోదాడ పట్టణంలో ఖరీధైన బైక్ లను గుర్తు తెలియని వ్యక్తులు వరసగా దొంగతనం చేస్తున్నారు. భాదితుల పిర్యాధు పై కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్ నందు పలు సెక్షన్ల కింద దొంగతనం కేసులు నమోదైనాయి. ఈ కేసులు దర్యాప్తు లో ఉన్నాయి. అధివారం కోదాడ పట్టణంలో హుజూర్ నగర్ ఫ్లై ఓవర్ దగ్గర కోదాడ పట్టణ సిఐ రాము తన సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా రెండు వాహనాలపై వస్తున్న ఐదుగురిని అనుమానాస్పదంగా గుర్తించి వారిని అదుపులోకి తీసుకున్నారు. వారు సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ కు చెందిన– బారి నాగరాజు గుంటూరు నాగరాజు , ఆంధ్రా రాష్ట్రం పల్నాడు జిల్లా, దాచేపల్లి మండలం, తంగెడ గ్రామానికి చెందిన,గుంజి రామాంజనేయులు, షేక్ కాసినపల్లి బాష , – గుంజి కృష్ణ ,– తమ్మిశెట్టి వెంకటేష్ గోపాలకృష్ణ (పరారి) లుగా గుర్తించారు. అదుపులోకి తీసుకున్న 5 గురు నిందితులను విచారించగా ఖరీదైన బైకులను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్నట్లు ఒప్పుకున్నారు. ఈ కేసులో భాగా పని చేసిన సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్, సిసిఎస్ ఎస్ఐ శ్రీకాంత్ మరియు సిసిఎస్ సిబ్బందిని, కోదాడ పట్టణ సీఐ రాము, కోదాడ టౌన్ సిబ్బంది టెక్నికల్ టీం సిబ్బందిని, కేసు పర్యవేక్షణ చేసిన డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డిని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ రివార్డ్స్ అందించి అభినంధించారు.

**మునగాల కేసుకు సంబంధించి వివరాలు..**

జూలై నెలలో మునగాల మండల పరిధి ముకుందాపురం గ్రామంలో పల్సర్ బైక్ దొంగతనం జరిగినట్లుగా జులై నెలలో క్రేన్ డ్రైవర్ కుంచం రాజు పిర్యాధు చేసారు. ఈ పిర్యాధు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తుండగా దర్యాప్తు భాగంగా... ఆదివారం మునగాల ఎస్ఐ ప్రవీణ్ తన సిబ్బందితో కలిసి ముకుందాపురం గ్రామ బస్ స్టేజీ వద్ద వాహన తనిఖీ నిర్వహించి, ఒక మోటారు సైకిల్‌లో ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు కోదాడ నుండి సూర్యాపేట వైపు వెళున్నారు. వారిని ఆధుపులోకి తీసుకుని విచారించగా. ఆంధ్రా రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలానికి చెందిన, మెచ్చర్ల శ్రీను, అలుగుల తరుణ్ , కొంక చిన్ను గా గుర్తించారు. ముగ్గురు ముకుందపురం గ్రామంలో పల్సర్ బైక్ దొంగతనం చేయినట్లు ఒప్పుకున్నారు. అల్లాగే కోదాడ పట్టణంలో 3 బైక్స్ దొంగతనం, పెనుములూరు పోలీస్ స్టేషన్ పరిధిలో 1 బైక్, విజయవాడ 5వ టౌన్ లో 1 బైక్ దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారు. వీరి నుండి 5 పల్సర్ బైక్ లు, ఒక హొండా , ఫ్యాషన్ బైక్ స్వాదినం చేసుకుని రిమాండ్ కు తరలించినట్లుగా తెలిపారు. ఈ కేసు చేదనలో బాగా పని చేసిన మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్, మునగాల పోలీస్ స్టేషన్ సిబ్బందిని, కోదాడ టౌన్ పిఎస్ టెక్నికల్ టీం సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ ను, కానిస్టేబుల్ యల్లారెడ్డి, సతీష్ లను, కేసు పర్యవేక్షణ చేసిన మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణా రెడ్డి, కోదాడ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి లను ఎస్పీ రివార్డ్స్ ఇచ్చి అభినందించారు.

# దేశంలో అత్యంత స్వచ్ఛమైన గాలి వీచే నగరాలివే..!

న్యూఢిల్లీ, నవంబర్ 4 : దీపావళి పండుగ తరువాత దేశ వ్యాప్తంగా వాయు కాలుష్యం భారీగా పెరిగింది. ముఖ్యంగా దేశ రాజధాని ఢిల్లీలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్(ఏక్యూఐ) 400 దాటింది. ఇది చాలా ప్రమాదకర స్థాయి. ఒక్క ఢిల్లీలోనే కాదు.. చాలా నగరాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. కాలుష్యపూరితమైన గాలిలో ప్రజలు జీవించాల్సిన పరిస్థితి నెలకొంది. అయితే, దేశంలోనే అత్యంత స్వచ్ఛమైన గాలి ఉన్న నగరాలు ఏంటో తెలుసా? ఉత్తమ గాలి నాణ్యత ఉన్న నగరం ఏది? దేశంలో స్వచ్ఛమైన గాలి ఉన్న టాప్ 10 నగరాలు/ప్రాంతాల పేర్లు ఇప్పుడు తెలుసుకుందాం.. చన్నరాయపట్నం.. కర్ణాటకలోని హసన్ జిల్లాలో ఉన్న చన్నరాయ పట్నం నగరంలో అత్యంత స్వచ్ఛమైన గాలి ఉంది. అందుకే ఈ ప్రాంతం టాప్ 1 లో నిలిచింది. చన్నరాయ పట్నంలోని సోమవారం ఉదయం 8 గంటలకు 8 పాయింట్స్‌గా నమోదైంది. బిష్ణుపూర్..పరిశుభ్రమైన గాలి ఉన్న నగరాల జాబితాలో పశ్చిమ బెంగాల్‌లోని బిష్ణుపూర్ రెండో స్థానంలో ఉంది. సోమవారం ఉదయం 8 గంటలకు బిష్ణుపూర్ ఏక్యూఐ 10 పాయింట్స్ నమోదైంది. ఈ 3 నగరాల్లో



11..అస్సాంకు చెందిన సిల్చార్, మణిపూర్‌కు చెందిన కక్చింగ్, కర్ణాటకలోని బేలూర్ నగరం మూడవ స్థానంలో ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో సోమవారం ఉదయం 8 గంటలకు 11 పాయింట్స్ నమోదైంది. కోహిమా.. నాగాలాండ్ రాజధాని కోహిమా పరిశుభ్రమైన గాలిలో ఆరవ స్థానంలో ఉంది.ఇక్కడ సోమవారం ఉదయం 8 గంటలకు 12గా నమోదైంది.హసన్, ఇంఫాల్.. దేశంలోని స్వచ్ఛమైన గాలిలో కర్ణాటకలోని హసన్ నగరం, మణిపూర్ రాజధాని ఇంఫాల్ కూడా టాప్ 10లో ఉన్నాయి. ఈ రెండు నగరాల్లో సోమవారం ఉదయం 8 గంటలకు ఏక్యూఐ 13 నమో దైంది. ఐజ్వాల్..మిజోరం రాజధాని ఐజ్వాల్‌లో కూడా గాలి చాలా శు భ్రంగా ఉంది. గాలి నాణ్యత ఆధారంగా ఐజ్వాల్ తొమ్మిదవ స్థానం లో ఉంది. సోమవారం ఉదయం 8 గంటలకు ఐజ్వాల్‌లో ఏక్యూఐ 14 నమోదైంది. మదన పల్లి..పరిశుభ్రమైన గాలి ఉన్న మొదటి 10 నగరాల్లో ఆంధ్రప్రదేశ్‌లోని మదనపల్లి 10వ స్థానంలో ఉంది. ఇక్కడ సోమవారం ఉదయం 8 గంటలకు ఏక్యూఐ 15 పాయింట్స్ నమోదైంది.

# విజయ్ వ్యాఖ్యలపై సీఎం స్టాలిన్ మండిపాటు

**చెన్నై, నవంబర్ 4** : తమిళ స్టార్ నటుడు విజయ్ దళపతి రాజకీయ పార్టీని స్థాపించిన విషయం తెలిసిందే. తమిళగ వెట్రి కళగం పేరుతో పార్టీని ప్రకటించారు. గత నెల తొలిసారి భారీ బహిరంగ సభను కూడా నిర్వహించారు. ఈ క్రమంలోనే ఆదివారం తమ పార్టీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఇందులో 26 తీర్మానాలను ఆమోదించారు. ముఖ్యంగా 'వన్ నేషన్, వన్ ఎలక్షన్', నీట్‌ను తీవ్రంగా వ్యతిరేకించారు. ఇదే సమయంలో తమిళనాడులో అధికారంలో ఉన్న డీఎంకే ప్రభుత్వంపై విజయ్ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. స్టాలిన్ ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చలేదని ఆరోపించారు. డీఎంకే ఎన్నికల మేనిఫెస్టో అధికారాన్ని చేజిక్కించుకోవాలనే ఉద్దేశంతో అబద్ధాలతో నిండిపోయిందని వ్యాఖ్యానించారు. అయితే, విజయ్ వ్యాఖ్యలపై సీఎం స్టాలిన్ తాజాగా స్పందించారు. ఎన్నికల హామీలను చాలా వరకూ నెరవేర్చినట్లు స్పష్టం చేశారు. 'మా ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చలేదని కొందరు వాదిస్తున్నారు. మేము చేసిన వాగ్దానాలన్నీ నెరవేర్చాం. మిగిలిని ఒకటి లేదా రెండు త్వరలోనే అమలు చేస్తాం' అని స్పష్టం చేశారు. ఇదే సమయంలో విజయ్‌పై స్టాలిన్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. 'కొత్త పార్టీలను ప్రారంభించే వారంతా డీఎంకే పతనం గురించి మాట్లాడుతున్నారు. దాని గురించి మాకు ఆందోళన లేదు. విమర్శలను మేం పట్టించుకోం. వారిని మాధానాలిచ్చి మా సమయాన్ని వృథా చేసుకోవాలనుకోవడం లేదు. ప్రజల ప్రయోజనం కోసం పనిచేయడమే మా పని. నాలుగేళ్ల ప్రభుత్వ విజయాల గురించి ఆలోచించాలని వారికి నేను వినమ్రంగా చెప్పాలనుకుంటున్నాను' అని స్టాలిన్ పేర్కొన్నారు.

## కారు యూనియన్ నూతన కమిటీ ఎన్నిక





**మంగపేట, నవంబర్ 04 ( నినాదం న్యూస్ )** : ములుగు జిల్లా మంగపేట మండలం రాజుపేట గ్రామానికి చెందిన శ్రీ రామాంజ నేయ కారు యూనియన్ నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా సైలి శివ కామేశ్వర రావు, మండల కిరణ్ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం మంగపేట మండలం కోమటిపల్లి గ్రామ పంచాయితి పరిధిలోని ముక్కుడు పోశమ్మ ఆలయం వద్ద శ్రీ రామాంజనేయ కారు యూనియన్ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో యూనియన్ అధ్యక్షులుగా సైలి శివ కామేశ్వర రావు, ఉపాధ్యక్షులుగా భూతం పవన్ కుమార్, కార్యదర్శిగా మండల కిరణ్ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## కోదాడలో కోలాహలంగా సదర్ సమ్మేళనం...

**ఆకట్టుకున్న దున్నపోతుల విన్యాస కార్యక్రమాలు..**





**కోదాడ, నవంబర్ 4(నినాదం న్యూస్)**:కోదాడ పట్టణ పరిధిలోని బాలురు ఉన్నత పాఠశాలలో ఆదివారం రాత్రి సదర్ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు..ఈ సందర్భంగా పట్టణంలోని తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు,బిజెపి రాష్ట్ర నాయకులు మల్లెబోయిన అంజి యాదవ్ నివాస గృహములో దున్నపోతులకు ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టణ పురవీధులలో పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. అనంతరం దున్నపోతుల విన్యాసం నిర్వహించారు. కోదాడలో మొట్టమొదటిసారిగా సదర్ కార్యక్రమం ఏర్పాటు చేయడంతో యాదవులతో పాటు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై దున్నపోతు విన్యాసాలు తిలకించారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ ఎన్ ఎం శ్రీకాంత్ యాదవ్,అధ్యక్షులు బొల్లం సిద్ధు,జక్కుల నరేందర్,బత్తుల కిట్టు,మర్ల వీరబాబు,బొమ్మ సాయి కృష్ణ,వీరబోయిన లింగయ్య,కోడి ఉపేందర్,జడ అంజి యాదవ్,గొట్టె నాగరాజు,పెద్దలు ఈదుల కృష్ణయ్య,కట్టెబోయిన శ్రీను,గుండెల సూర్యనారాయణ,జక్కుల మల్లయ్య,మాదాల ఉపేందర్,యాదవ ప్రజాప్రతినిధులు,యాదవ కులస్తులు పాల్గొన్నారు.

## ఎంజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా తోటపల్లి నాగరాజు.



**కోదాడ ,నవంబర్ 4 (నినాదం న్యూస్)**: కోదాడ పట్టణానికి చెందిన తోటపల్లి నాగరాజును మాదిగ జర్నలిస్టుల ఫోరం(ఎం జె ఎఫ్)జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూన్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు గాదె రమేష్ సోమవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు గాదే రమేష్ మాట్లాడుతూ.. సుప్రీం కోర్టులో ఏబిసిడి వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వచ్చిన మరుక్షణమే, తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో సిఎం రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ.. అన్ని ఉద్యోగ నియామకాల్లో ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తామని చెప్పి నేటికీ అమలు చేయకుండా జాప్యం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన ఎం.జె.ఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి తోటపల్లి నాగరాజు మాట్లాడుతూ... తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు గాదే రమేష్ మరియు రాష్ట్ర నాయకులు మోలుగురి గోపి, పడిశాల రఘు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ అమలు పరచడమే ఎంజెఎఫ్ లక్ష్యమని ఈ నేపథ్యంలో ఏబిసిడి వర్గీకరణ కోసం మాదిగ జర్నలిస్టులు అంత ఐక్యంగా ఉండి మందకృష్ణ మాదిగ నేతృత్వంలో కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంజెఎఫ్ జిల్లా గౌరవ సలహాదారులు బంక వెంకట్ రత్నం, జిల్లా నాయకులు చెరుకుపల్లి శ్రీకాంత్, తమలపాకుల లక్ష్మీనారాయణ, చీమ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జమ్ము కశ్మీర్ అసెంబ్లీ స్పీకర్‌గా అబ్దుల్ రహీమ్ రాథర్

ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జమ్ము కశ్మీర్‌లో నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ విజయం సాధించిన విషయం తెలిసిందే. దాదాపు పదేళ్ల తర్వాత జరిగిన ఎన్నికల్లో ఎన్‌సీ పార్టీ భారీ విజయం నమోదు చేసింది. ఈ నేపథ్యంలో ఒమర్ అబ్దుల్లా నేతృత్వంలో కొత్త ప్రభుత్వం కూడా కొలువుదీరింది. ఈ క్రమంలోనే దాదాపు ఆరేళ్ల తర్వాత తొలిసారిగా జమ్ము కశ్మీర్ అసెంబ్లీ సమావేశాలు నేడు ప్రారంభమయ్యాయి. ఐదు రోజుల పాటు ఈ సమావేశాలు కొనసాగనున్నాయి. తొలి రోజు అసెంబ్లీ స్పీకర్‌ను ఎన్నుకున్నారు. జమ్ము కశ్మీర్ అసెంబ్లీ స్పీకర్‌గా నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ ఎమ్మెల్యే అబ్దుల్ రహీమ్ రాథర్ ఎన్నికయ్యారు. సీఎం ఒమర్ అబ్దుల్లా సమక్షంలో ప్రొటెం స్పీకర్ ముబారక్ గుల్.. అసెంబ్లీ స్పీకర్‌గా అబ్దుల్ రహీమ్ పేరును ప్రతిపాదించారు. కాగా, అబ్దుల్ రహీమ్ రాథర్ ఏడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం బుద్గాం జిల్లాలోని చరార్-ఇ-షరీఫ్ అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. నేడు తొలిరోజు సభను ఉద్దేశించి లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ప్రసంగించనున్నారు.

## ఏపీలో పెరగనున్న విద్యుత్ ఛార్జీలు

**అమరావతి, నవంబర్ 04** రాష్ట్ర ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం పడనుంది. వైసీపీ పాపాల ఎఫెక్ట్.. ఇప్పుడు ప్రజలపై పడనుంది. విద్యుత్ వినియోగదారుల నెత్తిన మళ్లీ ట్రూ అప్ ఛార్జీల పిడుగు పడనుంది. ఇంధన సర్దుబాటు ఛార్జీల కింద డిస్కమ్‌లు రూ. 11,826 కోట్ల ప్రతిపాదనలను ఈఆర్‌సీకి పంపాయి. 2023-24 సంవత్సరానికి సంబంధించి ఈఆర్‌సీకి ఈ ప్రతిపాదనలు పంపాయి డిస్కమ్‌లు. అయితే, డిస్కమ్‌ల ప్రతిపాదనలు ఏపీఈఆర్‌సీ ఇప్పుడు బహిర్గతం చేసింది. ప్రతిపాదనలపై ఈ నెల 19వ తేదీ లోగా లిఖిత పూర్వక అభ్యంతరాలు తెలియజేయాలని ఈఆర్‌సీ కోరింది. ఇప్పటికే 2022-23 ఇంధన సర్దుబాటు పేరిట రూ. 6,200 కోట్లకు ఈఆర్‌సీ ఆమోదం తెలిపింది. అయితే, ఈ ప్రతిపాదనలపై వామపక్ష పార్టీలు, విద్యుత్ వినియోగదారుల సంఘాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. ధరలు పెంచి ప్రజలపై మరింత భారం మోపడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేస్తున్నారు.

## అన్నపూర్ణ సహిత విశ్వనాథ దేవాలయంలో కార్తీకమాసం పూజలు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 4 ( నినాదం న్యూస్)** కార్తీక మాసం తొలి సోమవారం సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని అన్నపూర్ణ సహిత విశ్వనాథ స్వామి దేవాలయంలో భక్తులు పోటెత్తారు . తెల్లవారుజాము నుండే మహిళా భక్తులు కార్తీక దీపాలు వెలిగించి పూజలు నిర్వహిస్తున్నారని ప్రధాన అర్చకుడు వలివేటి వీరభద్ర శర్మ తెలిపారు. పక్కకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ అర్చకుడు సాగర్ శర్మ, సిబ్బంది సతీష్ ఇతరులు పాల్గొన్నారు.

## విధులలో చేరిన ఎస్ జి టి ఉపాధ్యాయులు



**చింతపల్లి ,నవంబర్ 4 ( నినాదం న్యూస్)** మండలంలోని వివిధ పాఠశాలలో తమ విధులు నిర్వహించడానికి ప్రభుత్వం చే నియమింపబడిన ఎస్ జి టి ఉపాధ్యాయులు సోమవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో మండల ఎంఈఓ అంజయ్యకు తమ నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ అంజయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయుల చేరికతో పాఠశాలలు సక్రమంగా నడుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది షఫీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్,నవంబర్4:** మెరుగైన ఫర్నిచర్, ల్యాబ్స్‌పై ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతుల్కైన ఉపాధ్యాయులు ఉన్నారన్నారు. విద్యానగర్ జామై ఉస్మానియా పాఠశాలకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బెంచీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేడియాతో మాట్లాడారు. ప్రైవేటు బడులకు దీటుగా ప్రభుత్వ బడుల్లో సౌకర్యాలు పెరగాలన్నారు. సర్కారు బడుల అభివృద్ధికి సమాజమంతా బాధ్యత తీసుకోవాలని సూచించారు. కర్నాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వాల వైఫల్యం కనిపిస్తోందన్నారు దివాళకోరు, దగాకోరు రాజకీయాలు చేయడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారిందన్నారు. అమలు కానీ హామీలు ఇవ్వడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారిందని కిషన్ రెడ్డి చురకలంటించారు. ఇచ్చిన హామీలకే గతిలేదని, కొత్తగా మళ్లీ హామీలిస్తున్నారన్నారు. కర్నాటకలో హామీలు అమలు చేయలేక చేతులెత్తేశారని ఎద్దేవా చేశారు. తెలంగాణలో అనేక వాగ్దానాలతో కాంగ్రెస్ అధికారులోకి వచ్చిందని దుయ్యబట్టారు. డిక్లరేషన్, గ్యారంటీల పేరుతో గారడీ చేశారని కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు.

# 24 గంటల కరెంట్ ఘనత కెసిఆర్‌దే

### తప్పుదోవ పట్టించేలా కాంగ్రెస్ ప్రచారం

### మండిపడ్డ మాజీమంత్రి హరీష్ రావు

**హైదరాబాద్,నవంబర్4:** 24 గంటల కరెంటు విషయంలో దేశాన్ని తప్పుదోవ పట్టిస్తున్న జాతీయ కాంగ్రెస్ వైఖరిపై సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. నవ్విపోదురు గాక, నాకేం సిగ్గు అన్నట్టుంది కాంగ్రెస్ పార్టీ తీరు ఉన్నదని ఎద్దేవా చేశారు. దేశంలో రైతులకు 24 గంటల ఉచిత కరెంటును అందించిన ఏకైక రాష్ట్రంగా తెలంగాణను నిలిపింది బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ అని చెప్పారు. 2018, జనవరి 1 నుంచే రాష్ట్రంలో అన్నదాతలకు 24 గంటల ఉచితంగా అందిస్తున్నామని చెప్పారు. కానీ, ఆ ఘనత కూడా తమదేనంటూ ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల్లో ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. గతంలో రైతులకు 24 గంటల ఉచిత కరెంటు దండగ అని, మూడు గంటల కరెంటు సరిపోతుందని రైతు వ్యతిరేక వైఖరిని ప్రకటించిన చరిత్ర రేవంత్ రెడ్డిది, కాంగ్రెస్ పార్టీదని మండిపడ్డారు. ఇప్పుడేమో ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల్లో ఓట్ల కోసం కేసీఆర్ అందించిన 24 గంటల ఉచిత కరెంటు ఘనతను తమ ఖాతాలో వేసుకుంటూ దేశవ్యాప్తంగా ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు విమర్శించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో సాధించిన అభివృద్ధిని చూపించుకునే ముఖం లేక, తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ సాధించిన అభివృద్ధిని చూపించి ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరికి, మోసపూరిత విధానానికి మరో నిదర్శనమని చెప్పారు.

## సాంకేతకి సమస్యతో ఆలస్యంగా మెట్రో ప్రయాణం

హైదరాబాద్,నవంబర్4: హైదరాబాద్ మెట్రో రైళ్లలో సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో రైళ్లు ఆలస్యంగా నడిచాయి. రాకపోకలకు ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. ఎల్బీనగర్%–%మియాపూర్ మెట్రో మార్గంలో సాంకేతిక సమస్య కారణంగా రైళ్లు నెమ్మదిగా నడిచాయి. విద్యుత్ ఫీడర్ ఛానల్‌లో సాంకేతిక సమస్య వచ్చిందని మెట్రో అధికారులు తెలిపారు. సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. రైళ్ల ఆలస్యంతో స్టేషన్ల వద్ద ప్రయాణికుల రద్దీ పెరిగింది.

## డిసెంబర్ 19 నుంచి పుస్తక ప్రదర్శన

**హైదరాబాద్,నవంబర్4 :** హైదరాబాద్ నగరంలో 37వ పుస్తక ప్రదర్శన తేదీలను నిర్వాహకులు ఖరారు చేశారు. డిసెంబర్ 19 నుంచి 29 వరకు ప్రదర్శన నిర్వహించనున్నట్లు పుస్తక ప్రదర్శన సొసైటీ వెల్లడిరచింది. సోమాజిగూడలోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఎల్ సి కోదండరాం, పుస్తక ప్రదర్శన సలహాదారు ఆచార్య రమా మెల్కోటె, సీనియర్ జర్నలిస్ట్ కె. రామచంద్రమూర్తి తదితర పలువురు ప్రముఖులు నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా పుస్తక ప్రదర్శన లోగోని ఆవిష్కరించారు. ప్రదర్శనలో మొత్తం 300 స్టాళ్లను ఏర్పాటు చేయనున్నారు.

## యువతిపై ప్రేమోన్మాది దాడి గాయాలతో యువతి ఆస్పత్రికి తరలింపు

**మెదక్,నవంబర్4:** ప్రేమించడం లేదని యువతిపై ఓ ప్రేమోన్మాది కత్తితో దాడికి దిగాడు. దీంతో ఆమెకు తీవ్ర గాయాలు కాగా ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటన మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద జరిగింది. యువతిపై ప్రేమోన్మాది ఇక్కడే దాడి చేశాడు. ఈ ఘటనలో ఆమె చేతికి తీవ్రగాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం యువతిని హైదరాబాద్‌కు తరలించారు. ఆమె ఓపెన్ డిగ్రీ పరీక్షలు రాసేందుకు వచ్చినట్లు పోలీసులు గుర్తించారు. దాడి చేసిన వ్యక్తి బెంగళూరుకు చెందిన యువకుడు చేతన్ అలియాస్ కిరణ్ అని పోలీసులు తెలిపారు. నిందితుడు ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. పోలీసులు సంఘటనా స్థలిని పరిశీలించి వివరాలు సేకరించారు. దుండగుడి కోసం గాలిస్తున్నారు.

## ఎస్పీని కలిసిన స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్



**జగిత్యాల, నవంబర్ 4(నినాదం న్యూస్):** జగిత్యాల జిల్లా పోక్సో కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమితులైన సీనియర్ న్యాయవాది చీటి రామకృష్ణ రావు సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పిపి రామకృష్ణ రావు ఎస్పీ అశోక్ కుమార్ కు మొక్కను అందించగా శుభాకాంక్షలు తెలిపారు.

# గ్యారంటీలను గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

## సెంట్రల్ ఫిలిం సెన్సార్ ప్యానెల్ బోర్డు మెంబర్ చీకటి మహేష్ గౌడ్

**డోర్నకల్ /కురవి నవంబర్ 04(నినాదం న్యూస్ ) :** మహబూబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలో ఈరోజు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడి ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం అంగడి బజార్ లో చేపట్టారు.సంతకి వచ్చిన రైతులతో భారతీయ జనతా పార్టీ నాయకులు బిజెపిలో అన్ లైన్ ద్వారా సభ్యత్వ నమోదు చేసి భారతీయ జనతా పార్టీలో చేర్పించారు.ఈ సందర్భంగా బిజెపి మానుకోట మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డ్ మెంబర్ చీకటి మహేష్ గౌడ్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో రైతులు ప్రజలు చేయడానికి ఎంతో ఉత్సాహం చూపుతున్నారని అన్నారు.గ్రామాలలో యువత భారతీయ జనతా పార్టీకి ఎక్కువగా మొగ్గు చూపుతున్నారని ఒక్కొక్క కార్యకర్త 100 మందిని భారతీయ జనతా పార్టీలో చేర్పించి క్రియాశీలక సభ్యుడుగా మారుతున్నారని అన్నారు.గ్రామాల్లో మహిళలు కూడా బిజెపి పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని అన్నారు.బిజెపిలో చేరాలనుకునే కార్యకర్తలు 8800002024 నెంబర్ కి మిస్డ్ కాల్ ఇచ్చి భారతీయ జనతా పార్టీలో కార్యకర్తలు కావాలని కోరారు.6 గ్యారంటీ ల పేరు చెప్పి అధికారులకు వచ్చిన



కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారంటీలను గాలికి వదిలేసి రాష్ట్ర ముఖ్యమంత్రి గాలి పర్యటనలు చేస్తున్నాడని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలకే విలువ లేకుండా పోయిందని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో మాజీ సర్పంచుల అరెస్టు ప్రజాస్వామికమని అన్నారు.వెంటనే మాజీ సర్పంచ్ ల యొక్క బిల్లులు విడుదల చేసి అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి స్టేట్ కౌన్సిల్ సభ్యులు కొణతం పెంటయ్య.డోర్నకల్ నియోజకవర్గం కన్వీనర్ తాడ పూర్ణచందర్ రెడ్డి, కురవి మండల అధ్యక్షులు రామోజు నాగరాజు,ప్రధాన కార్యదర్శి వీరన్న నాయక్,కొణతం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు...

# రాష్ట్రస్థాయి పోటీల్లో కోదాడ బాయ్స్ హై స్కూల్ విద్యార్థుల ప్రతిభ

### విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలి: ఎంఈఓ సలీం షరీఫ్

**కోదాడ,నవంబర్ 4(నినాదం న్యూస్):** విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని కోదాడ ఎంఈఓ సలీం షరీఫ్ అన్నారు. సోమ వారం పాఠశాల ఆవరణలో ఇటీవల హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి కళా ఉత్సవ్ పోటీల్లో కోదాడ బాయ్స్ హై స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్స్ సాధించిన సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులను అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపడం తమకు ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా వారికున్న నైపుణ్యాన్ని ఉపయోగించుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు.పోటీల్లో విద్యార్థులు గెలిచేందుకు శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను ఈ సందర్భంగా అభినందించారు.వివిధ విభాగాల్లో గెలుపొందిన విద్యార్థులు



అక్షయ్,సాదిక్,హరీష్ కుమార్,ప్రవళిక,విగ్నేశ్వర చారి లు గోల్డ్ మెడల్స్ తోపాటు ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ, సూర్యా పేట జిల్లాసైన్స్అధికారి ఎల్. దేవరాజు,బాల సాహిత్య పుస్తక,కథా రచయిత ఎం.జానకిరామ్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు..

# బాణాసంచా నిషేధాన్ని ఎందుకు అమలు చేయలేదు

**న్యూఢల్లీ, నవంబర్ 4 :** ఢల్లీలో వాయు కాలుష్యం పెరగడంపై ఢల్లీ సర్కారుపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. పత్రికల్లో వస్తున్న వార్తలను చూస్తే.. ఢల్లీలో బాణాసంచా నిషేధం అమలు కాలేదని అనిపిస్తోందని పేర్కొంది. ఇందుకు సంబంధించి సమాధానం చెప్పాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. బాణాసంచా నిషేధంపై ఢల్లీ ప్రభుత్వం కీలక చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. దీపావళి నుంచి ఢల్లీ నగరంలో కాలుష్యం విపరీతంగా పెరిగింది. దాంతో జనం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. శ్వాసకోశ సమస్యలు, కళ్లు ఎర్రబారడం, చికాకు తదితర సమస్యలతో బాధపడుతున్నారు. ప్రస్తుతం నగరంలోని చాలా ప్రాంతంలో గాలి నాణ్యత సూచి 400 మార్క్‌ని దాటింది. పెరుగుతున్న కాలుష్యాన్ని దృష్టిలో పెట్టుకొని డిసెంబర్ 2, 2016న ఎంసీ మెహతా వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పును ఇచ్చింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఢల్లీలో గ్రాప్ పాలసీని అమలులోకి తీసుకువచ్చారు. చలికాలంలో వాతావరణ కాలుష్యాన్ని తగ్గించేందుకు ఇందులో పలు నిబంధనలు ఉన్నాయి. ఇందులో బాణాసంచాపై నిషేధం సైతం ఉన్నది. వాయు కాలుష్యంపై ఢల్లీ ప్రభుత్వంపై సుప్రీంకోర్టు సోమవారం తీవ్ర వ్యాఖ్యలు చేసింది. బాణాసంచా నిషేధాన్ని ఎందుకు అమలు చేయడం లేదని సుప్రీంకోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. నిషేధం ఉంటే పటాకులు ఎలా పేల్చారు? వీల్కైనంత త్వరగా సమాధానం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోర్టు ఆదేశించింది. దేశ రాజధాని ఢల్లీలో వాయుకాలుష్యం పెరిగిపోవడంతో మార్నింగ్ వాక్ చేయడం మానేస్తున్నట్లు సీజేఐ చంద్రచూడ్ గురువారం వ్యాఖ్యానించారు. శ్వాసకోశ వ్యాధులను నివారించడానికి ఇంట్లోనే ఉండటమే మంచిదని, ఉదయాన్నే బయటకు వెళ్లకుండా ఉండాలని డాక్టర్ సలహా ఇచ్చారన్న ఆయన.. వాయుకాలుష్యం పెరుగుతుండడంపై ఆందోళన వ్యక్తం చేశారు.

# మాదిగలను అవమానించిన వంగవీటి రామారావు పదవిని నుంచి తప్పుకోవాలి

**కోదాడ, నవంబర్ 4(నినాదం న్యూస్):** మాదిగలపై అనుచిత వాక్యలు చేసిన జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు ఆ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కోదాడ పట్టణంలోని రంగా థియేటర్ సెంటర్లో రామారావు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కొమరబండలో వంగవీటి రామారావు రెండు రోజుల క్రితం ఓ యూట్యూబ్ చానల్ ఇంటర్వ్యూలో మాదిగలను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేశారని వారు పేర్కొన్నారు. తాను ఎంపీపీగా ఉన్న సమయంలో మాదిగలకు చదువు లేదు కాబట్టి ఉద్యోగాలను మాల కులస్తులకు ఇచ్చినట్లు మాట్లాడినట్లు తెలిపారు. మాదిగలకు చదువులేదని, అర్హతలేదని మాదిగ కులాన్ని అవమానించినట్లు ఆరోపించారు.తన హయాంలో మాలలకి తానే అన్ని ఉద్యోగాలు ఇచ్చినట్లు ఒప్పుకుని మాదిగలకు అన్యాయం చేసినట్లు పేర్కొన్నారు.

ఈ వ్యాఖ్యలతో రెండుకులాల మధ్య గొడవలు అయ్యేలా ఉన్నాయి. వ్యాఖ్యలకు నిరసనగా వంగవీటి రామారావు యొక్క దిష్టిబొమ్మను దగ్ధం చేసి, ర్యాలీ చేపట్టినట్లు తెలిపారు.ర్యాలీ అనంతరం కోదాడ డిఎస్పీ కిదరఖాస్తు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాదిగ పెద్ద దేవపంగు ప్రసాద్ మత్స్య శాఖ వైస్ చైర్మన్ దేవపొంగు ముత్తయ్య, సూరపల్లి నరేష్, జై భీమ్ యూత్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ దేవపొంగు వికిల్, గోవింద నవీన్, గుండెపొంగు గోపి, హుషాన్, భాగ్యరాజు, నాగార్జున, అనిల్, అశోక్, రవి, గోపి, నవీన్, దేవపంగు ప్రశాంత్, కాంతారావు . సతీష్. పాల్గొన్నారు.




# మగువల మనసు దోచేలా..

## ఏఐ చెక్కిన నగలు



ప్రస్తుతం అన్ని రంగాల్లోనూ ఏఐ (ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్) హవా కొనసాగుతున్నది! పిల్లల పెంపకం నుంచి వృద్ధాప్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల వరకూ ప్రతి విషయంలోనూ ఏఐ సూచనలను తెగ పాటించేస్తున్నారంతా!! అలాంటిది మరి నగల డిజైన్లలోనూ ఆ మార్కు లేకపోతే ఎలా? అందుకే కృత్రిమ మేధను ఉపయోగించి మగువల మనసు దోచే ఆభరణాలను రూపొందిస్తున్నారు తయారీదారులు. ఏఐ చెక్కిన ఈ నగలు నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి.

సంప్రదాయం, ఆధునికతల కలబోతగా తయారైన నయా నగల విశేషాలే ఇవి.. దుస్తుల్లోనే కాదు జువెలరీ ట్రెండ్‌ను అనుసరించడంలోనూ ఫ్యాషన్ ఫాలో అవుతున్నారు ఆధునిక అతివలు. అందుకే తయారీదారులు కూడా ఎప్పటికప్పుడు నయా డిజైన్లలో నగలను తీసుకొస్తున్నారు. మగువల మనసు దోచే డిజైన్లను రూపొందించేందుకు ఏఐ సాయాన్ని కూడా తీసుకుంటున్నారు. పాత నగలకు కొత్త హంగులు అద్ది ఆకట్టుకుంటున్నారు. ప్రాచీన పద్ధతులు, వంటలకు ప్రాధాన్యం ఉన్నట్టే.. సంప్రదాయ ఆభరణాలకు ఆదరణ ఎన్నటికీ తరిగిపోదు. మానవ సృజనతో పురుడు పోసుకున్న అలనాటి డిజైన్లకు కృత్రిమ మేధతో సరికొత్త మెరుపులు అద్దుతున్నారు.

అంతేకాదు, ఏఐ సాయంతో మనకు కావాల్సిన డిజైన్‌ను మనమే రూపొందించుకునే వెసులుబాటు కూడా ఉంది. ఆభరణాలు తయారుచేసిన తర్వాత చెప్పిన విధంగా రాలేదని చింతించే పని లేదు. ముందుగానే త్రీడీ ఆర్ట్‌లో ఆభరణాల



నగిషీలను తయారు చేస్తారు. కావాలంటే వాటిలో డిజైన్లు మార్చుకోవడమో, అవసరమైన చోట రాళ్లు, పూసలు చేర్చుకోవడమో చేయొచ్చు. నచ్చిన డిజైన్‌లో నగ వచ్చిందని రూఢి చేసుకున్నాకే తయారీకి పంపించొచ్చు. ఇతర రకాల నగల మాదిరిగానే ఈ ఏఐ నగల్లోనూ మ్యాచింగ్ సెట్స్ అందుబాటులో ఉన్నాయి.



పాపిట బిళ్ల నుంచి కాలి పట్టీల వరకు ఒకే థీమ్‌తో అందమైన డిజైన్లలో ఆభరణాలు ఆర్డర్ చేయొచ్చు.

బంగారం, వెండి, ప్లాటినమ్ వంటి లోహాలతోనే కాదు అందరికీ అందుబాటులో ఉండే వన్‌గ్రామ్ గోల్డ్, ఇమిటేషన్ జువెలరీలోనూ ఏఐ డిజైన్లను ఉపయోగించవచ్చు. ఆభరణాల కోసం



ఎక్కువ మొత్తంలో వెచ్చించలేని వాళ్లు కూడా ఈ ఏఐ నగలను అందంగా అలంకరించుకోవచ్చు. ముఖ్యంగా ఈతరం పెండ్లిళ్లలో ఈ ఏఐ నగలకు ఎనలేని ఆదరణ లభిస్తున్నది. మరెందుకు ఆలస్యం.. మీరు కూడా మనసులోని డిజైన్లను ఏఐ సాయంతో అందమైన నగలుగా మలుచుకుని అలంకరించుకోండి!

# నిష్పత్తి కుదిరితేనే..



**భారతీయుల వంటగదిలో అల్లం-వెల్లుల్లి పేస్ట్ కచ్చితంగా ఉండాల్సిందే! శాకాహారమైనా, మాంసాహారమైనా.. ఓ టేబుల్ స్పూన్ అల్లం, వెల్లుల్లి ముద్ద పడాల్సిందే! అయితే, ప్రస్తుత కల్తీల కాలంలో.. అల్లం-వెల్లుల్లి పేస్ట్‌ను ఇంట్లో తయారు చేసుకోవడమే మంచిది! అయితే, దీన్ని నిల్వ ఉంచితే కొద్ది రోజులకే రుచి మారిపోతుంది.**

నిష్పత్తి కుదిరితేనే.. ముద్దముద్దలో ఘాటు

భారతీయుల వంటగదిలో అల్లం-వెల్లుల్లి పేస్ట్ కచ్చితంగా ఉండాల్సిందే! శాకాహారమైనా, మాంసాహారమైనా.. ఓ టేబుల్ స్పూన్ అల్లం, వెల్లుల్లి ముద్ద పడాల్సిందే! అయితే, ప్రస్తుత కల్తీల కాలంలో.. అల్లం-వెల్లుల్లి పేస్ట్‌ను ఇంట్లో తయారు చేసుకోవడమే మంచిది! అయితే, దీన్ని నిల్వ ఉంచితే కొద్ది రోజులకే రుచి మారిపోతుంది. అలాకాకుండా.. అల్లం-వెల్లుల్లి ముద్ద ఎక్కువ రోజులు తాజాగా ఉండాలంటే ఈ చిట్కాలు పాటించండి.

అల్లం-వెల్లుల్లి పేస్ట్ తయారీలో రెండిటినీ సరైన నిష్పత్తిలో తీసుకోవడం ముఖ్యం. 60 శాతం వెల్లుల్లి ఉంటే.. 40 శాతం అల్లం ఉండేలా చూసుకోవాలి. రెండింటి పొట్టును పూర్తిగా తీయాలి. లేకుంటే, దానిపై ఉండే తొక్క వల్ల పేస్ట్ రుచి మారుతుంది. త్వరగా పాడయ్యే అవకాశం ఉంటుంది.

నిల్వ ఉంచేవి ఏవైనా.. తేమ తగిలితే పాడవుతాయి. అల్లం-వెల్లుల్లి పేస్ట్ కూడా అంతే! అందుకే, అల్లం ముక్కలను శుభ్రంగా కడిగిన తర్వాత.. తేమ లేకుండా పొడి వస్త్రంతో తుడవాలి. ఆ తర్వాతే మిక్సీ పట్టుకోవాలి. దీనివల్ల పేస్ట్ ఎక్కువకాలం తాజాగా ఉంటుంది.

ఈ పేస్ట్‌కు ఒకటిన్నర టేబుల్ స్పూన్ పల్లి నూనె గానీ, పొద్దుతిరుగుడు నూనె గానీ, ఒక టీ స్పూన్ ఆలివ్ నూనె గానీ, కొద్దిగా ఉప్పు కలుపుకోవాలి. దీనిని గాలి చొరబడని గాజు సీసాలో నిల్వ చేసుకోవాలి. నూనెలు, ఉప్పు సహజసిద్ధమైన ప్రిజర్వేటివ్‌లా పనిచేస్తాయి. పేస్ట్ ఎక్కువ కాలం నిల్వ ఉండేలా చేస్తాయి.

అప్పుడప్పుడూ అల్లం-వెల్లుల్లి పేస్ట్ ఆకుపచ్చ లేదా పసుపు రంగులోకి మారుతుంటుంది. ఇలా రంగు మారడం పేస్ట్ పాడవుతున్నది అనడానికి ఓ సంకేతం! మిశ్రమంలో టీస్పూన్ నిమ్మరసం వేసి కలిపి, గాలి చొరబడని డబ్బాలో వేసి ఫ్రిజ్‌లో పెట్టుకుంటే.. తాజాగా ఉంటుంది.

# బ్రెడ్ పకోడీ

**బ్రెడ్ ట్ర్సైసెస్:**

ఆరు, శనగపిండి: ఒక కప్పు, పచ్చిమిర్చి: ఆరు, జీలకర్ర: ఒక టీస్పూన్, కారం: ఒక టీస్పూన్, అల్లంవెల్లుల్లి పేస్ట్: అర టీస్పూన్, పసుపు, చాట్‌మసాలా, గరం మసాలా: పావు టీస్పూన్ చొప్పున, కొత్తిమీర, పుదీనా తరుగు: పావు కప్పు చొప్పున, వంటసోడా: చిటికెడు, ఉప్పు: తగినంత, నూనె: వేయించడానికి సరిపడా.

**కావలసిన పదార్థాలు**

బ్రెడ్ ట్ర్సైసెస్: ఆరు, శనగపిండి: ఒక కప్పు, పచ్చిమిర్చి: ఆరు, జీలకర్ర: ఒక టీస్పూన్, కారం: ఒక టీస్పూన్, అల్లంవెల్లుల్లి పేస్ట్: అర టీస్పూన్, పసుపు, చాట్‌మసాలా, గరం మసాలా: పావు టీస్పూన్ చొప్పున, కొత్తిమీర, పుదీనా తరుగు: పావు కప్పు చొప్పున, వంటసోడా: చిటికెడు, ఉప్పు: తగినంత, నూనె: వేయించడానికి సరిపడా.



**తయారీ విధానం**

మిక్సీ జార్‌లో పుదీనా, కొత్తిమీర, పచ్చిమిర్చి, జీలకర్ర, ఉప్పు వేసి కొద్దిగా నీళ్లుపోసి మెత్తగా గ్రైండ్ చేయాలి. ఒక గిన్నెలో శనగపిండి, కారం, అల్లం వెల్లుల్లి పేస్ట్, పసుపు, చాట్ మసాలా, గరం మసాలా, ఉప్పు, వంటసోడ వేసి.. కొద్దిగా నీళ్లుపోసి బజ్జీల పిండిలా జారుగా కలపాలి. బ్రెడ్ ముక్కలపై పుదీనా మిశ్రమం రాసి ఒకదానిపై ఒకటి పెట్టి అంచులు కట్ చేసి.. మూలగా రెండు ముక్కలు చేసి పెట్టుకోవాలి. స్టవ్‌మీద కడాయి పెట్టి వేయించడానికి సరిపడా నూనెపోసి, వేడయ్యాక బ్రెడ్ ముక్కలను శనగ పిండిలో ముంచి విడివిడిగా వేయిస్తే వేడివేడి బ్రెడ్ పకోడీ సిద్ధం.

## ఓట్స్‌తో ఇలా ..



**కావలసిన పదార్థాలు**

ఆలుగడ్డలు: రెండు, చీజ్ తురుము: రెండు టేబుల్ స్పూన్లు, మసాలా ఓట్స్: అర కప్పు, మైదా: రెండు టేబుల్ స్పూన్లు, కార్న్‌ఫ్లోర్: పావుకప్పు, మిరియాల పొడి: అర టీస్పూన్, కారం: ఒక టీస్పూన్, ఉప్పు: తగినంత, నూనె: వేయించడానికి సరిపడా.

**తయారీ విధానం**

ముందుగా ఆలుగడ్డల్ని ఉడకబెట్టి మెత్తగా మెదపాలి. ఓట్స్‌ను మిక్సీ జార్‌లో వేసి బరకగా గ్రైండ్ చేయాలి. ఒక గిన్నెలో మైదా వేసి కొద్దిగా నీళ్లుపోసి జారుగా కలపాలి. మరో గిన్నెలో ఆలూ ముద్ద, కారం, మిరియాల పొడి, ఉప్పు వేసి కలిపి.. తగినంత కార్న్‌ఫ్లోర్, చీజ్ వేసి ముద్దగా చేసుకుని అరగంటపాటు మిశ్రమాన్ని ఫ్రిజ్‌లో పెట్టాలి. స్టవ్‌మీద కడాయి పెట్టి వేయించడానికి సరిపడా నూనెపోసి వేడి చేయాలి. మిశ్రమాన్ని చిన్నచిన్న ఉండలు చేసుకుని మైదా పిండిలో ముంచి, ఓట్స్‌లో దొర్లించాలి. ఆ ఉండలను కాగిన నూనెలో వేసి దోరగా కాల్చుకుంటే నోరూరించే ఓట్స్ చీజ్ బాల్స్ సిద్ధం

## శనగపప్పుతో టేస్టీ స్వీట్.. 10 నిమిషాల్లోనే ఇలా చేసుకోండి!



**కావలసిన పదార్థాలు**

శనగపప్పు: ఒక కప్పు, పాలు: రెండున్నర కప్పులు, నెయ్యి: అర కప్పు, చక్కెర: ముప్పావు కప్పు, కోవా: పావు కప్పు, యాలకుల పొడి: ఒక టీస్పూన్, తరిగిన బాదం పప్పు: పావు కప్పు.

**తయారీ విధానం**

శనగపప్పును బాగా కడిగి రెండు గంటలపాటు నానబెట్టాలి. స్టవ్‌మీద కుక్కర్ పెట్టి.. నానబెట్టిన శనగపప్పు, పాలు పోసి మూతపెట్టి నాలుగు విజిల్స్ వచ్చేవరకు ఉడికించాలి. ప్రెషర్ పోయాక శనగపప్పును మెత్తగా మెదపాలి. స్టవ్‌మీద పాన్ పెట్టి పావు కప్పు నెయ్యి వేయాలి.వేడయ్యాక శనగపప్పు మిశ్రమం జోడించి సన్నని మంటపై కలుపుతూ వేయించాలి. ప్రతి ఐదు నిమిషాలకు రెండు టీస్పూన్ల నెయ్యి వేస్తూ బాగా వేయించాలి. నెయ్యి పైకి తేలేలా వేగిన మిశ్రమంలో కోవా, చక్కెర, యాలకుల పొడి వేసి దగ్గర పడేవరకు ఉడికించాలి. చివరగా తరిగిన బాదం చిలకరించి దించుకుంటే శనగపప్పు హల్వా సిద్ధం.

## బీట్‌రూట్ కుర్మా

**కావలసిన పదార్థాలు**

బీట్‌రూట్ ముక్కలు: ఒక కప్పు, ఉల్లిగడ్డ: ఒకటి (పెద్దది), పచ్చిమిర్చి: రెండు, కరివేపాకు: ఒక రెబ్బ, అల్లం వెల్లుల్లి పేస్ట్: అర టీస్పూన్, పసుపు: అర టీస్పూన్, కారం: రెండు టీస్పూన్లు, గరం మసాలా: పావు టీస్పూన్, ఉప్పు: తగినంత, జీలకర్ర, ఆవాలు: అర టీస్పూన్ చొప్పున, పెరుగు: ఒక కప్పు, నూనె: రెండు టేబుల్ స్పూన్లు

**తయారీ విధానం**

బీట్‌రూట్ ముక్కల్ని ఒక కప్పు నీళ్లుపోసి సన్నని మంటపై పది నిమిషాలపాటు ఉడికించి పెట్టుకోవాలి. స్టవ్‌మీద కడాయి పెట్టి నూనెవేసి వేడయ్యాక ఆవాలు, జీలకర్ర, కరివేపాకు సన్నగా తరిగిన ఉల్లిపాయలు, పచ్చిమిర్చి వేసి బాగా వేయించాలి. అన్నీ బాగా వేగాక అల్లంవెల్లుల్లి పేస్ట్, పసుపు, కారం, ఉప్పు, గరం మసాలా వేయాలి. మరో రెండు నిమిషాలు వేయించాక అందులో ఉడకబెట్టి పెట్టుకున్న బీట్‌రూట్ ముక్కల్ని నీటితోపాటు వేయాలి. ఐదు నిమిషాలపాటు సన్నని మంటపై ఉడికించి దించేయాలి. చివరగా గడ్డలు లేకుండా చిలికిన పెరుగు వేసి బాగా కలిపితే నోరూరించే బీట్‌రూట్ కుర్మా సిద్ధం.



# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత

## - జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం, నవంబర్ 04( నినాదం న్యూస్)**

ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన దరఖాస్తులకు ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్, పి. శ్రీనివాస రెడ్డితో కలిసి దరఖాస్తులను స్వీకరించారు.



**ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల్లో కొన్ని..**

- నేలకొండపల్లి మండలం మంగ్రాజుపల్లి గ్రామానికి చెందిన కొమ్మరాజు ప్రేమలత, తాను మానసిక వికలాంగురాలినని, తల్లిదండ్రులు చనిపోయారని, చాలా బీదరికంలో ఉన్నట్లు, డబల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరుకు కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసీల్దార్ నేలకొండపల్లికి రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

- వైరా మండలం మాటూరిపేట గ్రామానికి చెందిన పానేం స్పందన, తాను బి.టెక్ చేసి, ఇంటి వద్ద ఖాళీగా ఉన్నట్లు, సత్తుపల్లి మైనారిటీ కళాశాల, హాస్టల్ నందు అవుట్ సోర్సింగ్ జాబ్స్ ఉన్నాయని నోటిఫికేషన్ వచ్చినట్లు, అందులో డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్ట్ ఇప్పించగలరని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా మైనారిటీ అభివృద్ధి అధికారికి రాస్తూ పరిశీలించి తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

- నేలకొండపల్లి మండలం పైనంపల్లి గ్రామానికి చెందిన వెంకట సత్యనారాయణ, ఎన్ హెచ్-365 విస్తరణలో తనకు చెందిన సర్వే నెం. 571లో గల ఇంటి నెం. 5-12/1 కోల్పోయినట్లు, సగం మాత్రమే నష్టపరిహారం ఇచ్చారని, పరిశీలించి, మిగతా సగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం ఆర్డీవో కు రాస్తూ పరిశీలించి తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

-తల్లాడ మండలం, తల్లాడ గ్రామానికి చెందిన ఎస్. రమ్యశ్రీ, తనకు వికలాంగుల పింఛన్ మంజూరు కోరుతూ దరఖాస్తు చేసుకోగా డిపిఎంకు రాస్తూ పరిశీలించి, తగుచర్యలకై కలెక్టర్ సూచించారు.

- కూసుమంచి మండలం బోటిమీది తాండ గ్రామానికి చెందిన డి. రాజేశ్వరి, తనకు డిగ్రీ బిఎస్సి నర్సింగ్ సీటు ఇప్పించుటకు కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు.

- కల్లూరు మండలం రెవెన్యూ పంచాయితీ సంగారెడ్డి చెరువు ఆయకట్టులో 1.08 ఎకరాల భూమిలో 0.5 ఎకరాల భూమిని ఇతరులు ఆక్రమించుకున్నట్లు, విచారించి తగుచర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కల్లూరు తహసీల్దార్ కు రాస్తు చట్టప్రకారం తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. అనంతరం అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండల పరిధిలో చేపడుతున్న ప్రజావాణి కార్యక్రమంలో మండల, గ్రామ పరిధి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా జిల్లా అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రతి శుక్రవారం ప్రజావాణి దరఖాస్తుల పెండింగ్ పై సమీక్ష చేయాలని ఆయన అన్నారు. వచ్చే శుక్రవారం కలెక్టరేట్‌లో మహిళా ఉద్యోగినులకు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కార్యక్రమం, అందరూ ఉద్యోగులకు ఎథిక్స్ పై అవగాహన కల్పించి, ప్రజలతో అధికారులు, సిబ్బంది ప్రవర్తన పై అవగాహన కార్యక్రమం ఏర్పాటుచేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం రాజేశ్వరి, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-3 పరీక్షలు సజావుగా నిర్వహించాలి

## – జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 4 నినాదం న్యూస్:**

గ్రూప్-3 పరీక్షలు సజావుగా నిర్వహించాలి అని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ ఛాంబర్లో గ్రూప్-3 పరీక్షకు సంబంధించి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో నవంబర్ 17, 18 తేదీల్లో గ్రూప్-3 పరీక్షలు నిర్వహించేందుకు 31 కేంద్రాలను గుర్తించడం జరిగిందన్నారు. వికారాబాద్‌లో 20, తాండూర్ లో పరీక్ష



కేంద్రాలలో మొత్తం 10,196 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు ఆయన తెలిపారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి ఇన్విజిలేటర్ లు, శాఖపరమైన అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష పత్రాలను తీసుకువెళ్లేందుకు బందోబస్తు, ఎస్కార్ట ఏర్పాట్లను చూసుకోవాలని అధికారులకు సూచించారు. సమావేశ అనంతరం జిల్లా సూపరింటెండెంట్ కార్యాలయంలోని పరీక్ష పత్రాలను భద్రపరిచే స్ట్రాంగ్ రూమును అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి, ఇతర అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ పరిశీలించారు. సమీక్ష సమావేశంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్ నరేంద్ర కుమార్, అసిస్టెంట్ రీజినల్ కోఆర్డినేటర్లు అరవింద్ రెడ్డి సుధీర్, కలెక్టరేట్ ఏఓ ఫరీనా ఖాతున్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నేమత్ అలీలు పాల్గొన్నారు.

# పరిమళించిన మానవత్వం

**మహేశ్వరం, నవంబర్ 4 (నినాదం న్యూస్)**

ప్రకాశం జిల్లా, సింగరాయకొండ గ్రామానికి చెందిన యువకుడిని ఖమ్మం రూరల్ మండల యువకులు ఆదివారం అర్ధరాత్రి వారి ఇంటివారికి అప్పగిచ్చిన సంఘటన చోటు చేసుకుంది. ప్రకాశం జిల్లా, సింగరాయకొండ గ్రామం, ఇస్లాం పేటకు చెందిన కందుల రాజు (26) తండ్రి రమణయ్య, 2009 లో తన తల్లి మరణంతో, అప్పటి నుండి మతి భ్రమించడంతో, ఇంట్లోనే ఉంటూ జీవనం సాగిస్తూ ఉండేవాడు. చికిత్స నిమిత్తం హైదరాబాదులోని ఎర్రగడ్డ మానసిక వైద్య శాలకు కుటుంబ సభ్యులు సహాయంతో వెళ్తూ వస్తుఉండేవాడు. సెప్టెంబర్ నెల 18 తేదిన రైలులో హైదరాబాద్‌కు బయలుదేరిన ఈ యువకుడు, అక్కడికి చేరుకోక పోవడంతో, తెలిసిన వాళ్ళ దగ్గర వెదికి, చివరకు 1 అక్టోబర్ న పోలీసులను ఆశ్రయించారు. మిస్సింగ్ కేసుగా నమోదు చేసుకొని, పెపర్, ఫేస్బుక్, ఇంస్టాగ్రాం లలో ప్రకటనలు ఇచ్చి విచారణ జరిపినా ప్రయోజనం లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో ఖమ్మం రూరల్ మండలం , వెంకటగిరి క్రాస్ రోడ్ లో బైక్ మెకానిక్ అనిల్ దగ్గర మరియు చుట్టూ పక్కల ఉంటూ, ఎవరైనా అన్నం పెడితే తింటూ, పక్కనే ఉన్న పెట్రోల్ బంక్‌లో పడుకొనే వాడు.



శనివారం రాత్రి కార్ డీజిల్ నిమిత్తం వచ్చిన బంక్‌కి వచ్చిన గుదిమళ్ళ గ్రామానికి చెందిన సి.ఎస్.ఐ పాస్టర్ రెవరెండ్ వడిగ భూపతికి కనపడటంతో, ఆ యువకుడితో మాట మాట కలిపి, చెప్పింది ఓపికగా వింటూ, తనకున్న న్యాయవాద పరిజ్ఞానంతో వాకబు చేసి, ఆ యువకుడు చెప్పిన వివరాలని తెలంగాణ, ఆంధ్ర డీజీ ఆఫీసుల వారిని సంప్రదించగా, ప్రకాశం జిల్లా సింగరాయకొండ పరిదిలో ఉన్న మిస్సింగ్ కేసుగా నిర్ధారణ అయ్యింది. కుటుంబ సభ్యులు వచ్చేవరకు, ఆ యువకుడిని చూసుకొని, ఆదివారం అర్ధాత్రి 3 గంటలుకు కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఇన్ని రోజులు తన అన్నని క్షేమంగా చూసుకున్న అనిల్, కిట్టు, రాజు, కరీంకు, పెట్రోల్ బంక్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఒక చిన్న ఆచూకీ ద్వారా మిస్సింగ్



కేసును ఛేదించడానికి సహాయపడిన రెవ భూపతిని ప్రకాశం జిల్లా పోలీసుసిబ్బందితో పాటు సింగరాయకొండ నుండి వచ్చిన పోలీసు కానిస్టేబుల్ తిరుపతి స్వామి అభినందించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ సంగీత, చక్రవర్తి, భద్రాద్రి పత్రిక సీనియర్ జర్నలిస్ట్ రాజకుమార్ రాజేశ్వర్రావు, వేంకటగిరి యువకులు అనిల్, కిట్టు, కరీం, రాజు పాల్గొన్నారు.

# తుమ్మలను కలిసిన మసీద్ కమిటీ సభ్యులు



**సత్తుపల్లి, నవంబర్ 4 (నినాదం న్యూస్)**

సత్తుపల్లి జామ మసీదు నూతన కమిటీ సభ్యులు గండుగులపల్లిలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని మర్యాద పూర్వకంగా కలిశారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను మంత్రి తుమ్మల సన్మానించారు. సత్తుపల్లిలో ఉన్న మసీదుల అభివృద్ధికి తన వంతు ప్రభుత్వపరంగా సహాయ సహకారాలు అందిస్తానని ముస్లిం సోదరులకు మంత్రి తుమ్మల హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులుగా ఎన్నికైన సదర్ షేక్ నాయబ్ రసూల్, కార్యదర్శి ఎం.డి కమల్ పాషా, మౌలాలి గ్రాండ్, షాకిర్, రెహ్మత్ పాషా, అమిర్ జానీ, ముస్తఫా, ఖలీల్, సమీ, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# పూజ సామాగ్రి అందజేసిన హేమలత బాలాజీ నాయక్




**కారేపల్లి నవంబర్ 4 నినాదం న్యూస్**

పొలంపల్లి గ్రామపంచాయతి పొలంపల్లి తండా గ్రామం లో సమ్మక్క సారలమ్మ గద్దెల పూజారి తేజకు కాంగ్రెస్ నాయకులు, గ్రామ యూత్,పొలంపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి దారావత్ హేమలత బాలాజీ నాయక్ కలిసి పూజ సామాగ్రి, బియ్యం అందించారు. గత రెండు సంవత్సరాల నుండి గద్దెలకు పూజలు చేస్తూ వందల మంది భక్తులకు పూజలు అదిస్తున్నారు. ఈ సందర్భంగా సమ్మక్క సారాలమ్మ గద్దెలకు ప్రత్యేకంగా పూజలు చేసి గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్య క్రమం యూత్ నాయకులు అజ్మీరా యుగంధర్ నాయక్, కాంగ్రెస్ నాయకులు గుగులోత్ కళ్యాణ్, పి ఎస్ ఆర్ యూత్ మండల అధ్యక్షులు జరుపుల ధోని నాయక్, గుగులోత్ లక్ష్మణ్, లకావత్ రమేష్, భూక్యా భద్రు,గుగులోత్ నవీన్,స్వామి, గుగులోత్ సర్వన్, ఆలు, గోప, రమేష్, కుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# భిక్షాటనకు వెళ్ళిన వ్యక్తి... వ్యక్తి అదృశ్యం

**జవహార్ నగర్ నవంబర్ 4 (నినాదం న్యూస్)**



భిక్షాటనకు వెళ్ళిన వ్యక్తి అదృశ్యమయ్యాడు. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్టేషన్ పరిధి జమ్మిగటడ్డలో చోటుచేసుకుంది. దానవమైన జమ్మయ్య కుటుంబసభ్యులతో కలిసి జమ్మిగడ్డ న్యూవిరాట్ నగర్ కాలనీలో నివాసముంటున్నాడు. గత నెల 28న భిక్షాటన కోసమని ఇంటి నుంచి బయటకు వెళ్ళిన జమ్మయ్య(70) ఇంత వరకు తిరిగి రాలేదు. దీంతో అతని ఆచూకి కోసం చుట్టుప్రక్కల, బంధువుల వద్ద వెతికిన సమాచారం లభించలేదు. జమ్మయ్యకు చూపు సరిగ్గాలేదని, కల్లుతాగే అటవాటు ఉందని కుటుంబసభ్యులు ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# కుక్కలతో దాడులతో బెబేలెత్తుతున్న గొర్రెల కాపర్లు

## - కుక్కల దాడిలో 10 గొర్రెల పిల్లల మృతి

**కారేపల్లి నవంబర్ 4 నినాదం న్యూస్:**



కారేపల్లిలో కుక్కల దాడులతో కాపర్లు బెబేలెత్తుతున్నారు. వారం రోజులలో మూడు సార్లు గొర్రెల దొడ్లపై దాడులు చేసి గొర్రెల ప్రాణాలు తీస్తున్నాయి. సోమవారం రాబోత్ రమేష్ కు చెందిన గొర్రెల దొడ్డిలోకి చొరబడిన కుక్కలు దొడ్డిలో ఉన్న 10 గొర్రె పిల్లలను చంపివేసాయి. శనివారం రాత్రి జరిగిన యర్నాగి సతీష్‌కు చెందిన 8 గొర్రెలు కుక్కల దాడిలో మృతి చెందాయి. 10 రోజుల క్రితం జంగా మధుకు చెందిన 21 శాల్తీలు కుక్కలు చంపివేశాయి. కుక్కల దాడులతో గొర్రెల కాపరులు ఆందోళ చెందుతున్నారు. తమ శాల్తీలకు కుక్కల రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూన్నారు. వరసగా కుక్కలు దాడులు చేస్తున్న అధికారులు పట్టించుకోవటం లేదని ఆరోపిస్తున్నారు. చనిపోయిన జీవాలకు పరిహారం అందించాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

# కాంట్రాక్టు టీచర్లను రెగ్యులర్ చేయాలి

**ఆళ్లపల్లి నవంబర్ 4 నినాదం న్యూస్**



సమాన పనికి సమాన వేతనం కల్పించాలని కాలయాపన చేసిన గత ప్రభుత్వ పాలకులు. మాకు జీతాలు ఇచ్చి మా కుటుంబాలు ఆదుకోవాలని మండల పరిధిలోని మర్కోడు ఆశ్రమ పాఠశాలలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో టిఎస్ టిటిఎఫ్ ఆళ్లపల్లి మండల అధ్యక్షులు ఇస్లావత్ నరేష్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు పట్టించుకోకుండా, వృత్యేతర కార్యక్రమాలలో ఉపాధ్యాయులను ఉపయోగించుకుంటు న్నారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అన్ని అర్హతలు ఉన్న కాంట్రాక్ట్ ఉపాధ్యాయుల పైన సవతి తల్లి ప్రేమ చూపించారని కాంట్రాక్ట్ టీచర్లు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం ఏర్పాటయ్యాక కనీసం మాకు రెగ్యులర్ చేస్తారేమో అని ఆశాభావంలో గత ప్రభుత్వం 10 సంవత్సరాలు కాలం గడిపింది అని అన్నారు. అయినా కూడా మేము ఎంతో దూర దృష్టితో మమ్మల్ని మేము ధైర్యంపర్చుకొని ముందడుగు వేసి మేము పాఠశాలలో ఉంటూ విధులు నిర్వర్తిస్తున్నాము. మా జీవితాలు, మా కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి కనీసం మాకు 6 నెలలుగా జీతాలు లేవు మేము మా పిల్లలు దసరా, దీపావళి పండుగలకు పస్తులు ఉండాల్సిన పరిస్థితి వచ్చింది. ఇకనైనా అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మా జీతాలు ఇప్పించండి అని ప్రదీయపడుతున్నారు. మేము ఖచ్చితమైన సర్వీస్ విద్యార్థులకు అందిస్తున్నాం కాబట్టి మాకు నెల నెల జీతాలు ఇప్పించండి మహాప్రభో అని ముఖ్యమంత్రిని కోరారు. ఇది ఇలానే పునరావృతమైతే మా జేఏసీతో కలిసి సిటీవో డబల్యు ఆఫీస్ ని ముట్టడి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీఎస్ టిటిఎఫ్ మండల కార్యదర్శి సిఆర్టి టీచర్స్ బాలకృష్ణ, సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభాకర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నాయకులు



**చేవెళ్ల నవంబర్ 04 (నినాదం న్యూస్):**
రంగారెడ్డి జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ మెంబర్ శ్రీరాంనగర్ ప్రభాకర్ రెడ్డికి చేవెళ్ల బిజెపి నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం షా లువతో సత్కారించారు. ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలనిఆకక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి యువ నాయకులు డాక్టర్ వైభవరెడ్డి, జయసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతు రక్షణకే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు

## సీసీఐ కేంద్రాన్ని ప్రారంభించిన వైరా, ఇల్లందు ఎమ్మెల్యేలు





**కారేపల్లి నవంబర్ 4 నినాదం న్యూస్:**
రైతును దళారుల నుండి రక్షణ, పంటకు మద్దతు ధర కల్పించటానికి ప్రభుత్వం పత్తి, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని వైరా, ఇల్లందు ఎమ్మెల్యేలు మాలోత్ రాందాస్‌నాయక్, కోరం కనక య్యలు అన్నారు. సోమవారం కారేపల్లిలోని లక్ష్మిప్రియ కోటక్ జిన్నింగ్ మిల్లులో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యేలు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అని రైతుకు మద్దరు ధర కల్పించటానికి ఇప్పటికే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధరతో పాటు అదనంగా రూ.500 బోనస్ ఇస్తుందన్నారు. పత్తి పింజ పొడువును బట్టి రూ.7121 నుంచి రూ.7521 ఇస్తుందన్నారు. రైతు సోదరులు మధ్యదళారుల అశ్రయించకుండా నేరుగా సీసీఐలో పత్తిని అమ్ముకోవాలని కోరారు. అనుమతులు లేకుండా ప్రైవేటు వ్యక్తులు ఎవరైనా తక్కువ ధరలకు కొంటూ రైతులను మోసం చేయాలని చూస్తే మాత్రం చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పత్తికి అమ్మకం అర్హత, తక్పట్టి, సీసీఐ ద్వారా చెల్లింపు సేవలను తెలుసుకొనుటకు వాట్సాప్ నెంబర్ 8897281111 వినియోగించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటీ ఛైర్మన్ బాణోత్ రాంబాబు, సోసైటీ ఛైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, ఎంపీడీవో సురేందర్, తహసీల్దార్ సంపత్ కుమార్, ఏవో అశోక్‌కుమార్, సిఐ తిరుపతి రెడ్డి, ఎస్సై రాజారామ్, స్పెషల్ గ్రేట్ కార్యదర్శి సుచిత్ర, గ్రేడ్ 3 కార్యదర్శి ఈ నరేష్ కుమార్, సూపర్వైజర్ ఎన్ శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు తలారి చంద్రప్రకాశ్, పగడాల మంజుల, బానోత్ రాంమ్మూర్తి, ఇమ్మడి తిరుపతిరావు, మేదరి వీరప్రతాఫ్, పెద్దబోయిన ఉమాశంకర్, బానోత్ దేవ్లా నాయక్, గుగులోత్ భీముడు, దారావత్ భద్రునాయక్, మల్లెల నాగేశ్వర రావు, ఎండి హనీఫ్, సోసైటీ డైరక్టర్లు అడ్డ గోడ ఐలయ్య, మర్సకుంట్ల రోషయ్య, దేగల ఉపేందర్, షఫీ తదితరులు పాల్గొన్నారు.

# కాసం ఫ్యాషన్ షో రూమ్ ప్రారంభం

**వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబర్ 04 (నినాదం న్యూస్)**





వనపర్తి జిల్లా కేంద్రంలోని నూతనంగా ఏర్పాటుచేసిన కాసం ఫ్యాషన్ షో రూమ్ సోమవారం యాంకర్ అనసూయ భరద్వాజ్ సోమవారం ప్రారంభించారు. జిల్లా అభివృద్ధిలో భాగంగా ఎన్నో షోరూంలు జిల్లా కేంద్రానికి రానున్న తరుణంలో కొత్తగా వనపర్తి జిల్లా కేంద్రంలో కాసం 15వ షోరూంను అనసూయ భరద్వాజ్ చేతుల మీదగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎంతో సరసమైన ధరలకు లభించే వస్త్రాలను కొనుగోలు చేయాలని వస్త్ర వ్యాపారస్తులను మీకు అందుబాటులోకి తీసుకురావడం ఎంతో సంతోషాన్ని ఇస్తుందని అభినందించారు. షో రూమ్ లో ప్రజలకు నాణ్యవంతమైన వస్త్రాల తో పాటు సరసమైన ధరలకు మీకు అందు బాటులోకి తీసుకొచ్చిన షో రూమ్‌లో కొను గోలు చేయాలని ఆమె కోరారు. ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి, మాజీ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ పుట్టపాక మహేష్, పాకనాటి కృష్ణ, పలువురు షోరూంను ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. కాసం యాజమాన్యం సిబ్బంది రవీంద్రనాథ్ , ప్రవీణ్ షోరూం మేనేజర్ మల్లికార్జున్ తదితరులు ఉన్నారు.

# కుటుంబాల గుర్తింపుకు స్టికరింగ్

**కారేపల్లి నవంబర్ 4 నినాదం న్యూస్:**
సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా కుటుంబాల గుర్తింపుకు ఇంటింటికి స్టికరింగ్ కార్యక్రమాన్ని అధికారులు చేపట్టారు. కారేపల్లిలో స్టిక్కరింగ్ కార్యక్రమాన్ని ఎంపీడీవో జీ.సురేందర్ సోమవారం పర్యవేక్షించారు. కుటుంబాల గుర్తింపును ఎలాంటి తప్పులు లేకుండా గుర్తించి స్టికర్లు వేయాలని ఎన్యూమ రేటర్లకు సూచించారు. ఎన్యూమరేటర్ జాకీర్ బాబా, పంచాయతీ కార్యదర్శి ఎస్ నవీన్, సీఆర్‌పీ లు విజయ్, మోతిలాల్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.



# డ్రైనేజీ పనులు ప్రారంభించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి



**మహేశ్వరం, నవంబర్ 04(నినాదం న్యూస్)**
మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 20 వ డివిజన్, శ్రీ లక్ష్మీ నగర్ 30 డివిజన్ వెంకటేశ్వర కాలనీ ఆవరణలో డ్రైనేజీ పనులకు ముఖ్య అతిథులుగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి మేయర్ చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డి హాజరై శంకుస్థాపన చేసి ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కార్పొరేషన్ లో అభివృద్ధి కొనసాగుతుందని అమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి మేయర్ మాట్లాడుతూ కార్పొరేషన్ అభివృద్ధి సీఎం రేవంత్ రెడ్డి తోనే సాధ్యం అన్నారు. సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇళ్లు, కాంగ్రెస్ పార్టీతోనే ప్రభుత్వం సాధ్యమన్నారు. స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా డ్రైనేజీలు నిర్మాణం చేపట్టి ప్రజలకు అందుబాటులో తేవాలని కోరారు. స్థానిక సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ


# ఈ అధికారులపై వేటు పడేనా...!

**-ఆసుపత్రిలోనే విద్యార్థినిలు**
**-సమగ్ర విచారణ జరపాలని**
**విద్యార్థి సంఘాల డిమాండ్**



**ఆసిఫాబాద్ నవంబర్ 04(నినాదం న్యూస్ ):** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల వసతి గృహంలో గత బుధవారం 30 మందికి పైగా విద్యార్థినిలు అస్వస్థతకు గురి అయిన విషయం తెలిసిందే. సోమవారం వరకు విద్యార్థినిలు కోలుకోక పోవడంతో విద్యార్థినుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. కాగా ఈ సంఘటన నేపథ్యంలో పాఠశాల వసతి గృహ నిర్వాహకులు, పర్యవేక్షించాల్సిన అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి నిర్లక్ష్యం ప్రస్ఫుటంగా కనిపిస్తున్నదని తెలుస్తోంది . కాగా అదనపు జిల్లా కలెక్టర్ దీపక్ తివారి , ఐటీడీఏ పిఓ ఖుష్బు గుప్తా లు వసతి గృహాన్ని సందర్శించి వసతి గృహంలో ఉన్నటువంటి సౌకర్యాలను పరిశీలించారు. కాగా ఈ ఘటనకు విద్యార్థినుల ఇంటి నుండి తెచ్చుకున్న తిను బండారాలే వలనే విద్యార్థినిలు అస్వస్థతకు గురి అయినట్లు తెలుపుతూ, జరిగిన సంఘటనకు తమ బాధ్యత కాదన్నట్లు వసతి గృహం నిర్వాహకులు , ఏ టి డబ్ల్యూ ఓ, డి టి డబ్ల్యూ ఓ లు ప్రవర్తిస్తుండడంతో విద్యార్థినుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాగా వారం రోజులు గడుస్తున్న విద్యార్థినిలు ఆరోగ్యం నయం కాకపోవడం, ఇద్దరు విద్యార్థులు ఆరోగ్యం క్షీణించి వెంటిలేటర్ పై ఉండడంతో వసతి గృహ నిర్వాహకులపై సంబంధిత అధికారులపై విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు మండిపడుతున్నారు. విద్యార్థినులను స్థానిక ఎమ్మెల్యే కోవ లక్ష్మి , జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్కలు ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో అధికారులపై వేటు తప్పదని తెలుస్తుంది.

# ఈ డిఎఫ్.ఓ. ఓ మాఫియా డాన్..!






**- ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు**

**అసిఫాబాద్ నవంబర్ 04(నినాదం న్యూస్ ):** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అటవీ శాఖ అధికారి ఓ మాఫియా డాన్ లాగా వ్యవహరిస్తున్నాడని సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు తీవ్రంగా ఆరోపణలు చేశారు. సిర్పూర్( టి), బెంగాలీ క్యాంపుకు చెందిన ఏడుగురు వ్యక్తులను అడవిపందిని వేటాడి హతమార్చిన కేసులో అటవీశాఖ అధికారులు అదుపులోకి తీసుకొని వారిని చిత్రహింసలకు గురిచేసి థర్డ్ డిగ్రీ ప్రయోగించిన సిర్పూర్ రేంజ్ అధికారి, రెబ్బెన సెక్షన్ అధికారుల కు వెంటనే సస్పెండ్ చేసి శాఖ పరమైన చర్యలు చేపట్టి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని, ప్రిన్సిపల్ సెక్రెటరీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ అధికారి డొబ్రియల్ కు , అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ ను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన వారితో మాట్లాడుతూ 48 గంటల్లో ఆ అటవీ శాఖ అధికారులపై చర్యలు తీసుకోకపోతే సిర్పూర్ రేంజ్ కార్యాలయం ముందు నిరాహార దీక్ష చేపడతానని హెచ్చరించారు. జాతీయ మానవ హక్కుల కమిషన్ కు పిర్యాదు చేస్తానని తెలిపారు.ఆదివారం వరకు అటవీ శాఖ ఉన్నతాధికారులు ఆ అధికారులపై చర్యలు తీసుకోకపోవడంతో సోమవారం ఉదయం తన కార్యకర్తలతో కలిసి సిర్పూర్ బస్టాండ్ నుండి పారెస్ట్ రేంజ్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, గాంధీ చిత్రపటాన్ని పట్టుకొని నిరాహార దీక్ష ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిర్పూర్ (టి )నియోజకవర్గం లో అటవిశాఖ అధికారులు రైతులను ప్రజలను దోచుకుంటున్నారని , అక్రమాలకు పాల్పడుతున్నారని ప్రజల రక్తం పీల్చి పిప్పి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సిర్పూర్ ప్రాంతం లో వన్య ప్రాణులు చనిపోతే అటవీశాఖ అధికారులకు పండుగేనని, రైతుల వద్ద నుండి లక్షల రూపాయలు అక్రమంగా వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఆసిఫాబాద్ జిల్లా అటవీ శాఖ అధికారి మాఫీయ డాన్ లాగా వ్యవహరిస్తూ క్రింది స్థాయి అధికారుల ద్వారా ప్రజలను, రైతులను లక్ష్యంగా చేసుకొని వసూళ్లకు పాల్పడుతున్నారన్నారని తెలిపారు . జిల్లా ప్రజలకు సేవ చేయని డీఎఫ్ఓను వెంటనే బదిలీ చేయాలని, రైతులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన అధికారులకు సస్పెండ్ చేసేంతవరకు పోరాటం కొనసాగిస్తానని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే నిరాహార దీక్షకు బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు సంఘీభావం తెలిపి దీక్షలో కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో బి జె పి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగ సత్యనారాయణ, ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోలెం వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ధోని శ్రీశైలం, సిర్పూర్ అసెంబ్లీ కన్వీనర్ గొల్లపల్లి వీరభద్ర చారి, జిల్లా కార్యదర్శి బండి రాజేందర్ గౌడ్, మండల అధ్యక్షులు ఎల్ములే శంకర్, వాను పటేల్, రాపర్తి ధనుంజయ్, సీనియర్ నాయకులు నీరటి సత్యనారాయణ, ఎల్ములే మల్లయ్య, మనోహర్ గౌడ్, కొప్పుల శంకర్, ఒడ్డేటి నాని, దుర్గం మోతిరాం, పెద్దపల్లి భీమన్న మరియు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# గుండె పోటుతో మరణించిన కానిస్టేబుల్

**నివాళులు అర్పించిన డిఎస్పీ రామానుజం**

ఆసిఫాబాద్ నవంబర్ 04(నినాదం న్యూస్ )
కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ టౌన్ పోలీస్ స్టేషన్ నందు కానిస్టేబుల్ గా బ్లూ కోల్ట్ విధులు నిర్వహిస్తున్న మడావి ఆనంద్ కుమార్ సోమవారం రోజున గుండె పోటు తో మరణించారు. మృతదేహాన్ని స్వగ్రామమైనటువంటి సిర్పూర్ (యు) కి తరలించారు.అనంతరం జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు, ఆదేశాల మేరకు, డిఎస్పీ రామానుజం ఆనంద్ కుమార్ మృతదేహానికి నివాళులు అర్పించారు. డిఎస్పీ, అనంద్ కుమార్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులకు పోలీస్ శాఖ ఎల్లవేళలా తోడు ఉంటుందని ధైర్యం తెలియజేశారు. అంత్యక్రియ ల నిమిత్తం తక్షణ సహాయం కింద రూపాయాలు 20,000 అందజేశారు. 2012 కానిస్టేబుల్ బ్యాచ్ 20,000 రూపాయాలు అందించారు. పోలీస్ శాఖ నుండి అందవలసిన ఆర్థిక సాహయన్ని అందజేస్తామని వారి కుటుంబ సభ్యులకు డిఎస్పి తెలిపారు. అనంతరం శోక్ శస్త్ పరేడ్ నిర్వహించి దహన సంస్కారాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జైనూర్ సీఐ రమేష్, జిల్లా పోలీస్ సంఘం అధ్యక్షులు విజయ శంకర్ రెడ్డి, సిర్పూర్ (యు) ఎస్ఐ రామకృష్ణ, ఆర్. ఐ భారత్ భూషణ్, పోలీస్ మిత్ర అసోసియేషన్ మంచిర్యాల జిల్లా 2012 కానిస్టేబుల్ బ్యాచ్ ప్రెసిడెంట్ మల్లేష్, ఎస్ఐ లు రామారావు, రాజయ్య మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల రక్షణ కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ తనిఖీలు



**బెల్లంపల్లి నవంబర్ 4 (నినాదం న్యూస్):**
ప్రజల ధన మాన ప్రాణాల రక్షణ కొరకే పోలీసు కమిటీ కాంటాక్ట్ ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నామని బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జలుద్దీన్ తెలిపారు.రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్,మంచిర్యాల డిసిపి ఎ భాస్కర్ ల ఆదేశాల మేరకు,బెల్లంపల్లి ఎసిపి రవికుమార్ ఆధ్వర్యంలో సోమవారం బెల్లంపల్లి మండలంలోని దుగ్నేపల్లి గ్రామంలో తాళ్ల గురిజాల పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ గ్రామస్తులతో మాట్లాడుతు గ్రామంలో ఎవరైనా గంజాయి అమ్మినా,సేవించినా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.అదేవిధంగా నేటి సమాజంలో జరుగుతున్న సైబర్ క్రైమ్స్ పట్ల నిత్యం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అత్యవసర సమయాల్లో డయల్ 100 కి కాల్ చేసి సమస్యల పరిష్కారానికి దోహదపడాలని కోరారు.ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ఉపయోగించాలని,అదేవిధంగా ఓవర్ స్పీడ్ తో వెయిట్ వాహనాలు నడపకూడదని సూచించారు.ప్రతి వాహనదారుడు వాహనానికి సంబంధించిన అన్ని ధ్రువీకరణ పత్రాలు తమ వెంట ఉంచుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా సరైన ధ్రువీకరణ పత్రాలు లేని 25ద్విచక్ర వాహనాలు,ఒక ఆటో అంతేకాకుండా రెండు లీటర్ల గుడుంబా ను పోలీసులు సీజ్ చేశారు.ఈ కార్యక్రమంలో తాళ్ల గురిజాల ఎస్సై రమేష్,టూ టౌన్ ఎస్ఐ మహేందర్,ఆర్ఎస్ఐ ప్రవీణ్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను ఖండించాలి



**బెల్లంపల్లి నవంబర్ 4 (నినాదం న్యూస్):**
దేశంలో రోజురోజుకు మహిళలపై అత్యాచారాలు పెరిగిపోతున్నాయని ఈ సంఘటనలు దేశంలోని మేధావులు,అన్ని వర్గాల ప్రజలు,ప్రభుత్వాలు తీవ్రంగా ఖండించాలని పిఓడబ్ల్యూ నాయకురాళ్ళు జ్యోతి,అనిత డిమాండ్ చేశారు.మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో పీవోడబ్ల్యూ ఆధ్వర్యంలో ప్రభుత్వ కళాశాల విద్యార్థినిలతో కలిసి సోమవారం బారి నిరసన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు దేశంలో రోజురోజుకు మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు,దాడులకు పాల్పడే వారిపట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చట్టాలను తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో పిఓడబ్ల్యూ మహిళ నాయకురాలు పాల్గొన్నారు.

## నిధులు స్వాహా చేసిన అధికారిపై చర్యలు తీసుకోవాలి

ఆసిఫాబాద్ నవంబర్ 04(నినాదం న్యూస్ )
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూరు మండలంలో, మండల విద్యాధికారిగా విధులు నిర్వహించిన రమేష్ బాబు, ఐటీడీఏ పాఠశాలకు సంబంధించిన నిధులను ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా డ్రా చేయడం జరిగిందని అక్రమంగా నిధులు స్వాహా చేశాడని అతని పై జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాధికారికీ ఐ టి డీ ఏ, డీ టి డబ్ల్యూ ఓ కు సోమవారం రోజున పిర్యాదు చేశారు.. ఐటీడీఏ కాంప్లెక్స్ పరిధిలోని హెడ్ మాస్టర్ ఈ విషయంపై ఈ గతంలో ఫిర్యాదు చేసిన ఎటువంటి చర్యలు తీసుకోకుండా ఉదాసీనత వైఖరితో అతని పై ఎటువంటి చర్యలు చేపట్టలేదు అధికారులు అలసత్వం చేస్తున్నారని, నిర్లక్షంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు . సోమవారం జిల్లా కలెక్టర్కు , జిల్లా విద్యాధికారికి, ట్రైబల్ డెవలప్మెంట్ అధికారికి, గతంలో మండల విద్యాధికారి పనిచేసిన రమేష్ బాబు పై విచరణచేసి చర్యలు తీసుకోవాలన్నారు.

## ఉమామహేశ్వర ఆలయంలో అన్నప్రసాదం



**మల్లాపూర్ నవంబర్ 04 (నినాదం న్యూస్):** కొత్త ధాం రాజ్ పల్లిలోని పురాతన ఆలయమైన శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో ప్రతినెల మొదటి సోమవారం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కార్తీక మాసం మొదటి సోమ వారం నిర్వహించిన అన్నదానానికి గ్రామానికి చెందిన చల్ల వర్ణ సాగర్ దంపతులు అన్నదాతగా నిలిచారు. స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో అన్నదాన కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ముల్కనూరు బస్టాండులో వ్యక్తి మృతి



**భీమదేవరపల్లి నవంబర్ 4 (నినాదం న్యూస్) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగపూర్ గ్రామానికి చెందిన కూన పోచయ్య (45) ములుకనూరు బస్టాండులో మృతి చెందాడు. గత మూడు క్రితం భార్య రేణుక పండుగకు తల్లిగారింటికి వెళ్లగా మద్యం తాగుతూ అప్పటినుండి బస్టాండులోనే ఉంటున్నాడు. సోమవారం వచ్చిన అతని భార్య ఇంటికి తీసుకువెళ్లేందుకు బస్టాండ్ వద్దకు వచ్చింది. నీళ్లు తాగించి నిమ్మరసం కోసం పక్కకు రాగానే గద్దెపై నుంచి కిందకు ఒరిగి మృతి చెందాడు. 108 సిబ్బంది అక్కడికి చేరుకుని సి పి ఆర్ చేసినప్రయోజనం లేకుండా పోయింది. మృతుడు స్థానిక కర్ర మిల్లులో రోజువారీ కూలీ పని చేస్తుంటాడు. అతనికి భార్య ఇద్దరు కూతుళ్లు అన్నారు

## తండ్రిని పట్టించుకోని కొడుకు భూమి పట్టా రద్దు



**భీమదేవరపల్లి నవంబర్ 4 (నినాదం న్యూస్):** తండ్రి పిర్యాదుతో కొడుకుకు చేసిన భూమి గిఫ్ట్ రిజిస్ట్రేషన్ రెవెన్యూ అధికారులు రద్దు చేశారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముస్తఫాపూర్ గ్రామానికి చెందిన మద్దెల రాజ కొంరయ్య 4.12 ఎకరాలు 2018లో కొడుకు రవికి గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేసాడు. అతను తండ్రిని పట్టించుకోకపోవడంతో సీనియర్ సిటిజన్ యాక్ట్ కింద పిటిషన్ ఫైల్ చేశామని భీమదేవరపల్లి తహసీల్దార్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. విచారణ చేసి ఆర్డీఓకు పంపించగా గిఫ్ట్ రిజిస్ట్రేషన్ రద్దు చేసినట్లు తెలిపారు. ఈరోజు తిరిగి తండ్రి కొంరయ్య పేరా డిజిటల్ పాసుపుస్తకం అందించామన్నారు.

## పోలీసులు అదుపులో మాజీ సర్పంచుల



**భీమదేవరపల్లి నవంబర్ 4 (నినాదం న్యూస్) :** పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని మాజీ సర్పంచులు ఆధ్వ ర్యంలో హైదరాబాద్ జరిగే పోరుబాట ధర్నాకు సిద్ధమయ్యారు. కాగా పోరుబాట కార్యక్రమానికి బయలుదేరిన మాజీ సర్పంచులను ములుకనూరు పోలీసులు అడ్డుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచులు మాట్లాడుతూ.. తమ ను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసారని వాపోయారు. పోలీసుల అదుపులో మాజీ సర్పంచులు మాడుగుల కొమురయ్య, అరుకాల రాజు, గూడెల్లి రాజిరెడ్డి తదితరులు ఉన్నారు.

# కార్మికులకు అండగా ఏఐటీయూసీ

### ఘనంగా ఏఐటీయూసీ 105 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు - ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు




**గరిడేపల్లి,నవంబర్ 04(నినాదం న్యూస్):** కార్మికులకు అండగా ఏఐటీయూసీ నిరంతరం పోరాటాలు చేస్తోందని రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలోని ఏఐటీయూసీ కార్యాలయం (దిడ్డి సత్యనారాయణ భవన్) లో ఏఐటీయూసీ 105 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు.ముందుగా జెండాను ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్రానికి ముందే ఏర్పడిన ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) ఆనాటి నుండి నేటి వరకు,ఢిల్లీ నుంచి గల్లీ వరకు కార్మిక ప్రక్షాళన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలపై అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు. దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలు రైల్వే విమానయానం, అంతరిక్షం, ఎల్ఐసి పలు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసి ప్రధాని అదాని, అంబానీలకు కొమ్ముకాస్తున్న మోడీకి వ్యతిరేకంగా ఎన్నో పోరాటాలు చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆనాడు కెసిఆర్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులపై లాఠీచార్జి చేసి కేసులు పెడుతుంటే వారికి మద్దతుగా 50 రోజుల పోరాటం నిర్వహించి కేసీఆర్ ప్రభుత్వ విధానాలను తిప్పికొట్టిన చరిత్ర ఏఐటీయుసీ దే అన్నారు.సంక్షేమ బోర్డులో కార్మికులకు నష్టపరిహారం అందేలా అధికారులపై పోరాటం చేసామన్నారు. ఏఐటియుసి చేస్తున్న పోరాటా లకి ఆకర్షితులై జిల్లాలో ఆశా వర్కర్లు, అంగన్వాడీ, రెండవ ఏఎన్ఎంలు అన్ని రంగాల కార్మికులు చేరుతున్నారన్నారు ఈ కార్యక్ర మంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీను, మండల అధ్యక్షుడు బెజ్జం రమేష్,భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు ఎడవల్లి వెంకటేశ్వర్లు, కార్పెంటర్ యూనియన్ అధ్యక్షుడు అప్పాచారి, ఏ తిరపయ్య, సిహెచ్ శ్రీను, ఏడుకొండలు, వెంకటేశ్వర్లు, సురేష్, నాగయ్య, రవి, దిద్ది, రమణమ్మ, బండ్ల ఆనందరావు పాల్గొన్నారు.




## పాడైన రోడ్డుకు మరమ్మతులు చేయించిన మండల అధ్యక్షుడు



**బెల్లంపల్లి నవంబర్ 4 (నినాదం న్యూస్):** బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాను సారం కాసిపేట మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్ సోమవారం తన స్వంత ఖర్చుల తో పాడైపోయిన రోడ్డుకు మరమ్మతులు చేయించారు. కాసిపేట మండలం సోమగుడెం వంతెన మూల మలుపు వద్ద రోడ్డు పూర్తిగా చేడిపోవడంతో తరుచు ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయని తెలుసుకున్న ఆయన మరమ్మ తులు చేయించినట్లు తెలిపారు. కాసిపేట మండల ప్రజలకు,సింగరేణి కార్మికులకు,ఒసిసి కార్మికులకు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని తన స్వంత ఖర్చులతో ఆయన రోడ్డు మరమ్మత్తు పనులు చేయిం చడంతో మండల ప్రజలు కార్మికులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# నేత్రదాత అయిత సమ్మయ్య కండ్లు సజీవం

### నేత్రదానంపై అపోహలు వద్దు - సంస్మరణ సభలో సదాశయ ఫౌండేషన్ సభ్యులు



**జమ్మికుంట నవంబర్ 4 (నినాదం న్యూస్):** జమ్మికుంట పట్టణంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన నేత్ర దాత అయిత సమ్మయ్య ఈనెల 24 న మృతి చెందగా మృతుని కుటుంబ సభ్యులు నేత్రదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నేత్ర దాత సమ్మయ్య నివాసంలో సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంస్మరణ సభను ఏర్పాటు చేసి ,వచ్చిన బంధు మిత్రులకు నేత్ర అవయవ శరీర దానాలపై జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మ చారి, కరీంనగర్ జిల్లా కన్వీనర్ మచ్చగిరి నరహరి 'క్యాతం మల్లేశం అవగాహన కల్పించి కుటుంబ సభ్యులకు. జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన కూతుళ్లు, అల్లుళ్ళు, గంధం నవ్య శ్రీ, సతీష్, ఉప్పు రావూరి దివ్యశ్రీ మదన్, తాటిపెల్లి కావ్య శ్రీ సతీష్ సహకరించిన డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు, చిటికేసి శివానందయ్య చిదురాల శ్రీనివాస్‌లకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నరహరి అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.

## భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు



**అల్వాల్, నవంబర్ 4 (నినాదం న్యూస్)** కార్తీక మాసం పురస్కరించుకొని పలు శివాలయంలో భక్తుల తో కిటకిటలాడాయి. దీపాలు అలంకరణ మరియు ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు శ్రీ ఉమా చంద్రమౌళీశ్వర ఆలయం ఓల్డ్ టెంపుల్ అల్వాల్లో కార్తీక మాస ప్రథమ సోమవారం భక్తులచే కిటకిట లాడాయి. భక్తులు శివలింగానికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించిన నిర్వాహకులు

